

# ఎల్లో సింగం

YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 185 | పేజీలు 10 | వెల 4/- | శుక్రవారం 4 జులై 2025


## చిల్లిగవ్వ ఇవ్వనివారు..

# పీ-4పై విమర్శలా?



- సామాజిక బాధ్యతగా గతంలో జన్మభూమి.. ఇప్పుడు పీ-4
- బనకచర్ల ప్రాజెక్టు వివాదం.. అనవసర గందరగోళం
- మామిడి రైతులకూ న్యాయం చేస్తాం
- పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి
- ఫేక్ ప్రచారాలకు ప్రజలు బలి కాకండి
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం

2

పేదల అభివృద్ధి కోసం చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వారే పీ-4 వంటి కార్యక్రమాలను విమర్శించడం బాధాకరం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో స్పందించారు. పీ-4 ద్వారా పేదలకు మార్గదర్శకులు, మద్దతుదారుల సహకారంతో మార్గాన్ని చూపుతుంటే - కొన్ని రాజకీయ శక్తులు దీన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. సమాజం పట్ల నిజమైన బాధ్యత ఉన్నవారెవరో ప్రజలు గుర్తించగలరని సీఎం స్పష్టం చేశారు.

## ప్రపంచానికి ఆదర్శంగా

# కుప్పం డిజిటల్ నెర్వ్ సెంటర్

- వైద్య రంగంలో డిజిటల్ విప్లవానికి కుప్పం నుంచే శ్రీకారం
- టాటా-గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజినెర్వ్ పైలట్ ప్రారంభం
- వైద్య సేవల సమగ్రత కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా టెక్నాలజీ వినియోగం
- వ్యక్తిగత వైద్య డేటాతో సకాలంలో సేవలు సీఎం హామీ
- రాష్ట్రవ్యాప్తంగా డిజినెర్వ్ విస్తరణకు మూడు దశల్లో కార్యాచరణ
- సాంకేతికతతో ఆరోగ్య ఖర్చులను తగ్గించే ప్రయత్నం



- రూ.19,000 కోట్లు ఖర్చు తగ్గే అవకాశం
- తొలి కేంద్రాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు

3

# డిమాండ్‌ను బట్టి పంటలు ఎంచుకోండి

- మామిడి రైతు-పల్ప్ పరిశ్రమల మైత్రి సాధనకు శ్రీకారం
- రైతుల కోసం కేంద్రంతో చర్చించనున్న సీఎం
- మామిడి మార్కెట్‌ను ఆదుకునే దిశగా ప్రభుత్వ చొరవ
- చిత్తూరు రైతులకు చంద్రబాబు వరం
- పల్ప్ పరిశ్రమలతో కీలక నిర్ణయాలు
- రైతుల పక్షాన సీఎం
- మామిడి కొనుగోలుకు తక్షణ ఆదేశాలు

3

# కేడర్ శక్తే టీడీపీ స్ఫూర్తి

*అభివృద్ధికి మేమే హక్కుదారు: సీఎం చంద్రబాబు*

- ప్రతి సంక్షేమ కార్యక్రమంలో కార్యకర్తలే భాగస్వాములు కావాలి
- ఇంటింటికీ సంక్షేమ సందేశం తీసుకెళ్లండి: చంద్రబాబు పిలుపు
- ప్రజలకు దగ్గరగా ఉన్నవారే నాకు దగ్గరవారు: టీడీపీ అధినేత
- కేడర్‌కి శాశ్వత గుర్తింపు.. పనికి ప్రాధాన్యం కల్పించాలి
- కుప్పానికి విమానాశ్రయం, టూరిజం హబ్‌గా మారుస్తాం
- కుప్పం పార్టీ సమావేశంలో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు

4


యెల్లో సింగం ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా

మేము నియామకం చేస్తున్నాము


వీడియో ఎడిటర్ కావలెను

ఆసక్తి కలవారు : మీ resume ను కింద ఉన్న వాట్సాప్ నెంబర్ కి సెండ్ చేయండి



Contact Us 99490 93032

యెల్లో సింగం ప్రింట్ మీడియా



## చిల్లిగవ్వ ఇవ్వనివారు..

# పీ-4పై విమర్శలా?

- సామాజిక బాధ్యతగా గతంలో జన్మభూమి.. ఇప్పుడు పీ-4
- బనకచర్ల ప్రాజెక్టు వివాదం.. అనవసర గందరగోళం
- మామిడి రైతులకూ న్యాయం చేస్తాం
- పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి
- ఫేక్ ప్రచారాలకు ప్రజలు బలి కాకండి
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం

**కుప్పం, జూలై 3(ఎల్లో సింగం):**

చిల్లిగవ్వ ఇవ్వనివారు పీ-4 విధానాన్ని విమర్శిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. పేదరికం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ముందుకెళ్తుంటే.. దాన్ని అడ్డుకునేందుకు కొందరు రకరకాల విమర్శలు చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై స్పందించారు. "పేదల్ని ఆదుకునేందుకు మార్గదర్శకుల్ని అన్వేషిస్తుంటే ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ వనరుల్ని దోచుకోవడం తప్ప చిల్లిగవ్వ ఖర్చు పెట్టనివాళ్లు రాజకీయాలు చేస్తున్నారు. సామాజిక బాధ్యత కింద సమాజానికి ఏదైనా చేస్తూనే ఉండాలి. గతంలో జన్మభూమి పిలుపునిచ్చాను. ఇప్పుడు పీ-4 పేరిట కార్యక్రమం చేపట్టాం. గతంలో నేను చేసిన సాయంతో బాగా చదువుకుని అమెరికాకు వెళ్లి డబ్బులు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు మార్గదర్శకులుగా మారుతున్నారు. కుప్పం నియోజకవర్గంలోని తిమ్మరాజుపల్లి గ్రామ పేదలను పీ-4 ద్వారా ఆదుకుంటామని ఓ కుటుంబం ముందుకొచ్చింది. ఈ స్ఫూర్తినే నేను కోరుకుంటున్నాను. ప్రజలు సహకరిస్తుంటే.. కొందరికి నచ్చడం లేదు. కానీ ప్రభుత్వం తనపని తాను చేసుకునిపోతూనే ఉంటుంది. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే మా లక్ష్యం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు

"బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టంలేదు. కొందరు దీనిపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారు. తెలంగాణలో చాలా ప్రాజెక్టులకు నేనే శంకుస్థాపనలు చేశా. గోదావరిలో నీళ్లు ఎగువన ఉన్న రాష్ట్రాలు, దిగువన ఉన్న రాష్ట్రాలూ వినియోగించుకోవచ్చు. రెండు వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఆ నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలకూ ప్రయోజనం. గోదావరిపై తెలంగాణ కట్టిన ప్రాజెక్టులను నేను వ్యతిరేకించలేదు. రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాలు ఆరోగ్యమే. పేదలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా అత్యాధునిక సౌకర్యాలనూ పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కుప్పంలో టాటా భాగస్వామ్యంతో డీజీ నెర్వ్ సెంటర్ ప్రారంభించాం. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాం. నా నియోజకవర్గం కుప్పంలో ఇంటింటికీ ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించా. తెలుగుదేశం పార్టీకి ఓ యంత్రాంగం ఉంది. మాది కేడర్ బేస్డ్ పార్టీ. నెల రోజులపాటు జరిగే కార్యక్రమంలో లీడర్లు.. కేడర్ అంతా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తారు. అలాగే లోటుపాట్లు ఏమైనా ఉన్నా.. తెలుసుకుంటారు" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### మామిడి రైతును ఆదుకుంటాం

"కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తోంది. సమర్థవంతంగా సమస్యల్ని పరిష్కరిస్తాం. తల్లికి వందనం పథకాన్ని ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. ఒక్క కుటుంబానికి రూ. 1.05 లక్షలు లబ్ధి కలిగింది. పేదల సేవలో ద్వారా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. ఏడాదికి 34 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. ముందుగా చెప్పినట్టే ఏప్రిల్ నెలనుంచే పెంచిన పెన్షన్లు ఇచ్చాం. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఇవ్వలేమని నానా యాగీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూరికార్డులు తారుమారు చేసేశారు. ప్రజలు చేస్తున్న 10 ఫిర్యాదుల్లో 8 భూవివాదాలవే ఉంటున్నాయి. బ్లాక్ చెయిన్ ద్వారా ఈ సమస్యను సరిచేస్తున్నాం. గతంలో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ల్యాండ్ రికార్డులు నిర్వహించిన రాష్ట్రం. మంచి రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటోంది. గతంలో ఎప్పుడైనా మామిడికి అదనంగా రూ. 4 ఇచ్చి కొనుగోలు చేశారా..? ఈసారి దిగుబడి బాగా వచ్చింది, అంతర్జాతీయ మార్కెట్లో సమస్య ఏర్పడింది. పండించిన పంటకు విలువ జోడింపు, ఫుడ్ ప్రాసెసింగ్ చేయాల్సి ఉంది. మామిడి రైతులకున్న సమస్యలను పరిష్కరిస్తాం. పల్ప్ కంపెనీలు సిండికేట్ అయ్యాయనీ అంటున్నారు. దీన్ని సెట్ చేస్తాం. శవరాజకీయాలు చేసిన వారు ఇప్పుడు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారు. మామిడి రైతుల సమస్యలను మేం పరిష్కరిస్తాం.. మాపై రైతులకు నమ్మకం ఉంది. గతంలో డ్రిప్ ఇరిగేషనుకు నిధులు ఇచ్చారా..? ఏనాడైనా హార్టీకల్చర్ సాగును పట్టించుకున్నారా..? ఇప్పుడు ఏదేదో మాట్లాడితే రైతులు నమ్మరు. అన్నదాత సుఖీభవకు మేం రూ. 20 వేలు ప్రకటించాం. గత ప్రభుత్వం రూ. 7 వేలే ఇచ్చింది" అని చంద్రబాబు వివరించారు.

### ఫేక్ ప్రచారం.. ఫేక్ రాజకీయం..

"ఫేక్ ప్రచారాలతో రాజకీయాలను దిగజారుస్తున్నారు. కరుడుగట్టిన నేరస్తులు ఆర్థిక ఉగ్రవాదుల్లా అవినీతి చేశారు. వాళ్ల కార్యకర్త వాళ్ల కారు కిందపడితే మానవత్వంతో ఆస్పత్రికి తీసుకెళ్లాలి. సామాజిక స్పృహతో వ్యవహరించి ప్రమాదానికి గురైన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకెళ్లాలి. కనీసం నిలబడకుండా, అతని మనుషులు ప్రమాదానికి గురైన వ్యక్తిని కుక్కపిల్లలా పక్కన పడేసి పోయారు. మృతుడి భార్యను పిలిపించి బెదిరించి రాజకీయ ప్రకటనలు చేయిస్తున్నారు. రాజకీయ ముసుగు వేసుకున్న రౌడీల్లా అరాచకాలు చేస్తున్నారు. ఇలా అరాచకాలు, అక్రమాలు చేస్తూ రాష్ట్రానికి పెనుసవాలుగా మారుతున్నారు. ఇలాంటి వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వారిని దూరంగా పెట్టాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# డిమాండ్‌ను బట్టి పంటలు ఎంచుకోండి

- మామిడి రైతు-పల్ప్ పరిశ్రమల మైత్రి సాధనకు శ్రీకారం
- రైతుల కోసం కేంద్రంతో చర్చించనున్న సీఎం
- మామిడి మార్కెట్‌ను ఆదుకునే దిశగా ప్రభుత్వ చొరవ
- చిత్తూరు రైతులకు చంద్రబాబు వరం
- పల్ప్ పరిశ్రమలతో కీలక నిర్ణయాలు
- రైతుల పక్షాన సీఎం
- మామిడి కొనుగోలుకు తక్షణ ఆదేశాలు

**కుప్పం, జూలై 3(ఎల్లో సింగం):**

మామిడి రైతులు పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కుప్పంలోని తన నివాసంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు, ప్రాసెసింగ్ యూనిట్లతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. రైతులనుంచి తక్షణం మామిడి కొనుగోలుచేసి వారిని ఆదుకోవాలని ప్రాసెసింగ్, పల్ప్ పరిశ్రమలను సీఎం ఆదేశించారు. అదే సమయంలో పల్ప్ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. మామిడి రైతులకు భవిష్యత్తులోనూ ఎలాంటి సమస్యా లేకుండా ప్రభుత్వం వైపునుంచి కార్యాచరణ చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ 1.12 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు జరిగిందని ఇంకా 1.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఉత్పత్తి ఇంకా రావాల్సి ఉందని సమావేశంలో అధికారులు సీఎంకు వివరించారు. మరోవైపు ఆర్డర్లు లేవని, నిల్వ చేసుకోడానికి స్థలం లేదని పల్ప్ పరిశ్రమలు మామిడిని కొనుగోలు చేయటం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. కొన్నిచోట్ల అన్ లోడింగ్ కోసమే 3-4 రోజుల సమయం పడుతోందని ముఖ్యమంత్రికి విన్నవించారు.

దీనిపై స్పందించిన సీఎం తక్షణం ఉత్పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రల ప్రతినిధులకు సూచించారు. మరోవైపు పాకిస్తాన్, ఆఫ్రికన్ దేశాల్లో దిగుమతి సుంకాలు లేవని, యూరోపియన్ దేశాల్లో దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉన్నాయని మ్యాంగో పల్ప్ పరిశ్రమలు, ఎగుమతిదారులు సీఎంకు తెలిపారు. సుంకాలు తగ్గించేలా ఆయా దేశాలను ఒప్పించేందుకు కేంద్రంతో మాట్లాడాలని కోరారు. అలాగే మ్యాంగో పల్ప్‌పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతంనుంచి 5 శాతానికి తగ్గించేలా మాట్లాడాలని సీఎంకు విన్నవించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జీఎస్టీ తగ్గింపుపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని.. మరోమారు దీనిపై మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎకరాకు 6-12 టన్నులమేర మామిడి ఉత్పత్తి వచ్చిందని రైతులకు మంచి ధర రావాలని, అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమకు వయబిలిటీ రావాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మూడు రోజులపాటు మ్యాంగో జ్యూస్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషకాహారంగా గుడ్డును అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ అంశంపై అధ్యయనం చేసి తదుపరి ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు.

### అంతర్జాతీయ ప్రమాణాలతో మామిడి పండించండి

మామిడి పంటలో ఎరువులు, పురుగుమందులు వాడకుండా అత్యుత్తమ విధానాలను అనుసరించాలని సీఎం చంద్రబాబు రైతులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రం నేచురల్ ఫార్మింగ్ దిశగా అడుగులేస్తోందని.. మ్యాంగో రైతులు క్రమశిక్షణతో ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించాలన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెస్టింగ్, ట్రేసింగ్, సర్టిఫికేషన్ వచ్చిందని .. మన ఉత్పత్తులు అమ్ముడు పోవాలంటే ప్రపంచ ప్రమాణాలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ పరిశ్రమలు వారి సామర్థ్యానికి తగినట్టుగా రైతులనుంచి మామిడి కొనుగోలు చేయాలని.. అప్పుడే రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. ఎలాంటి వెయిటింగ్ లేకుండా మామిడి రైతులకు రూ. 8 ధర చెల్లించి కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వారి మాయలో పడొద్దని సీఎం రైతులకు హితవు పలికారు.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# ప్రపంచానికి ఆదర్శంగా

# కుప్పం డిజిటల్ నెర్వ్ సెంటర్

- వైద్య రంగంలో డిజిటల్ విప్లవానికి కుప్పం నుంచే శ్రీకారం
- టాటా-గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజినెర్వ్ పైలట్ ప్రారంభం
- వైద్య సేవల సమగ్రత కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా టెక్నాలజీ వినియోగం
- వ్యక్తిగత వైద్య డేటాతో సకాలంలో సేవలు సీఎం హామీ
- రాష్ట్రవ్యాప్తంగా డిజినెర్వ్ విస్తరణకు మూడు దశల్లో కార్యాచరణ
- సాంకేతికతతో ఆరోగ్య ఖర్చులను తగ్గించే ప్రయత్నం
- రూ.19,000 కోట్లు ఖర్చు తగ్గే అవకాశం
- తొలి కేంద్రాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు




**కుప్పం, జూలై 3(ఎల్లో సింగం):**


రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలతో అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ కుప్పంలో ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఆవిష్కరించారు. పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించారు. వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలను డిజినెర్వ్ సెంటర్‌తో అనుసంధానించారు. అనంతరం పీహెచ్‌సీలకు చెందిన హెల్త్ ఆఫీసర్లతో వర్చువల్‌గా చంద్రబాబు మాట్లాడారు. వైద్య సేవల్ని మరింత విస్తృతం చేసేందుకు వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచనలు జారీ చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ "రెండో దశలో చిత్తూరు జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తాం. ఆ తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తాం. ఆయుష్మాన్ భారత్‌తోపాటు ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని కూడా సమన్వయం చేస్తాం. వ్యక్తుల హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేయడంతోపాటు.. మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నాం. కుప్పంలో అమలు చేస్తున్న డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనాగా మారుతుంది. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా వైద్యరంగంలో అత్యుత్తమ సాంకేతికతను సమన్వయం చేస్తాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లాంటి ఆధునిక పరిజ్ఞానాన్ని కూడా దీనికి అనుసంధానిస్తాం. డిజినెర్వ్ సెంటర్‌తో ఏఎన్ఎంలు, అంగన్వాడీలతోనూ అనుసంధానించాలి" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించండి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వైద్య ఖర్చులు తగ్గించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. బడ్జెట్‌లో వైద్యారోగ్యానికి రూ.19 వేల కోట్ల ఖర్చువుతోందని, టెక్నాలజీ వినియోగం ద్వారా దీన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. "డేటా లేక్ ద్వారా, డేటా కలెక్షన్ ద్వారా వ్యక్తులకు అందించాల్సిన చికిత్సకు అవసరమైన ఔషధాలను కూడా అందించొచ్చు. ప్రివెంటివ్ హెల్త్, రియల్ టైమ్ మానిటరింగ్‌లాంటి అంశాలను పరిశీలించాలి. కాస్ట్ ఎఫెక్టివ్ వేరబుల్స్ ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని నిరంతరం తనిఖీ చేసేలా కార్యాచరణ చేపట్టండి. మొబైల్ మెడికల్ యూనిట్స్ ద్వారా ప్రతీ మూడు నెలలకూ రక్త పరీక్షలు నిర్వహించాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

### దశలవారీగా రాష్ట్రంలో డిజి నెర్వ్ సెంటర్ సేవలు

కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటైన రాష్ట్రంలోని తొలి డిజి నెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలు అనుసంధానమయ్యాయి. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలనుంచి డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రజలు వినియోగించుకోనున్నారు. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆస్పత్రి- 13 పీహెచ్సీలు, 92 విలేజ్ హెల్త్ సెంటర్లను అనుసంధానించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు అందించనుంది. సకాలంలో రోగ నిర్ధారణ, వైద్య నిపుణుల అప్పాయింట్మెంట్, వ్యక్తిగత కౌన్సిలింగ్ తదితర సేవల్ని డిజిటల్ నెర్వ్ సెంటర్ అందించనుంది.




వర్చువల్ విధానంలోనూ రోగికి వైద్య నిపుణుల్ని అందుబాటులోకి తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటు కలుగనుంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలు, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానం కూడా నెర్వ్ సెంటర్ ద్వారా చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. రోగనిర్ధారణ, ఆరోగ్య సేవలు, స్క్రీనింగ్ టెస్టులు తదుపరి అంశాలు కూడా ఫాలో అప్ ఉండేలా డిజి నెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు సేవలు అందుతాయి. ప్రజారోగ్యానికి సంబంధించి అన్ని వివరాలను ఒక్కచోట చేర్చేలా డిజి నెర్వ్ సెంటర్ తొలివిడతగా కుప్పంలోనూ, రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను అందుబాటులోకి తేవాలని ప్రణాళిక రూపొందించారు.







# కేడర్ శక్తే టీడీపీ స్ఫూర్తి

## - అభివృద్ధికి మేమే హక్కుదారు: చంద్రబాబు



- ప్రతి సంక్షేమ కార్యక్రమంలో కార్యకర్తలే భాగస్వాములు కావాలి
- ఇంటింటికీ సంక్షేమ సందేశం తీసుకెళ్లండి.. చంద్రబాబు పిలుపు
- ప్రజలకు దగ్గరగా ఉన్నవారే నాకు దగ్గరవారు.. టీడీపీ అధినేత
- కేడర్‌కి శాశ్వత గుర్తింపు.. పనికి ప్రాధాన్యం కల్పించాలి
- కుప్పానికి విమానాశ్రయం, టూరిజం హబ్‌గా మారుస్తాం
- కుప్పం పార్టీ సమావేశంలో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు

**కుప్పం, జూలై 3(ఎల్లో సింగం):**
ఇకపై ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'సుపరిపాలనలో తొలి అడుగు -ఇంటింటి ప్రచారం' కార్యక్రమ నిర్వహణపై కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు. "పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీరంతా పాలుపంచుకోవాలి. నేను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పని చేస్తున్నాను. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. నేను మొదటిసారి కుప్పానికి వచ్చినప్పటికంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. దాన్ని ప్రజలకూ తెలియ చెప్పాల్సిన బాధ్యతా ఉంది. గత పాలకులు అరాచకాలు చేసి 11కు పడిపోయారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ అని చెప్పాం. హామీలిచ్చిన విధంగా పని చేస్తున్నామని ప్రజలకు చెప్పాలి. కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారం చేసేటప్పుడు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దండి. గత ప్రభుత్వం పెన్షన్లల్లో కోత పెట్టింది. మనం అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నాం. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే.

నేతలు అటూ ఇటూ మారతారు కానీ కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు. డబుల్ సంక్షేమం చేస్తున్నాం. ఫలితం కూడా డబుల్‌గానే ఉండాలనే లక్ష్యంతో కేడర్ పని చేయాలి. కుప్పంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే. అవి కూడా ఏసీ బస్సులే ఉండేలా చేస్తాం. కుప్పంలో 100 శాతం సోలార్ రూఫ్ టాప్ చేయించాలి. కుప్పానికి ఎయిర్ పోర్టు రాబోతోంది. అభివృద్ధిని అడ్డుకోవద్దు. కుప్పం అభివృద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి. మల్లప్ప కొండ, నన్యాల్ వంటి వాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేస్తున్నాం. హంద్రీ-నీవా నీళ్లు వస్తున్నాయి. భవిష్యత్తులో కుప్పంలో కరవు అనేదే లేకుండా చేస్తాం. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

### టీడీపీ కార్యకర్తకి మంచి పేరు శాశ్వతం కావాలి

"ప్రజలకు దగ్గరైన వారు నాకు దగ్గరగా ఉంటారు. ప్రజల్లో చెడ్డ పేరుంటే నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తాను. కుప్పంలోనే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఇదే ఫార్ములా. టీడీపీ కుటుంబ సభ్యులకు సమాజంలో శాశ్వతంగా మంచి పేరు ఉండాలి. పార్టీ కోసం పని చేసిన వారికి.. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రయార్టీ ఇవ్వాలి. టీడీపీది పెద్ద సైన్యం. ఎవరి పరిధిలో వారు చేస్తే అద్భుతాలు సాధించగలం. రాబోయే నెల రోజుల్లో 100 శాతం ఇంటింటికి ప్రచారం చేయాలి. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ 5-6 శాతం పెరగాలి. లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడతాం" అని టీడీపీ అధినేత వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.



# పేదరికం లేని సమాజం కోసం కృషి చేద్దాం

**- కోవూరు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



- భవిషత్ తరాల అభివృద్ధి కోసం స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపకల్పన
- పి4 ద్వారా సంపన్నులు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- ఎస్సి, ఎస్టి వర్గాల ఆర్థిక బలోపేతంపై అధికారులు దృష్టి సారించాలి
- కోవూరు నియోజకవర్గం ఇండస్ట్రీయల్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ఎంపి వేమిరెడ్డి కృషి చేస్తున్నారు



**కోవూరు, జూలై 3(ఎల్లో సింగం):**

సంపదను సృష్టించి తద్వారా పేదలకు సంపద ఫలాలు పంచడమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కనుపర్తి పాడులోని విపిఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన కోవూరు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పేదరికం లేని సమాజ స్థాపన కోసం పి4 అనే విన్నూత్న కార్యక్రమం రూపొందించారన్నారు. తేజా డెవలపర్స్ సీఎస్ఆర్ ఫండ్స్‌తో పబ్లిక్, ప్రయివేట్, పీపుల్, పార్ట్నర్ షిప్ తో బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో నిమిస్తున్న మార్కెట్ కాంప్లెక్స్ గురించి ప్రస్తావించారు. సంపన్నులు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఎస్సి, ఎస్టి జనావాసాలు ఎక్కువగా వున్న కోవూరు నియోజకవర్గంలో సచివాలయ సిబ్బంది చొరవ తీసుకొని ఎస్సి, ఎస్టి లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. అర్హులను ప్రభుత్వ పథకాలు చేర్చడంలో అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కోవూరు నియోజకవర్గం ఇండస్ట్రీయల్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. విజన్ యాక్షన్ ప్లాన్ సభ్యులు ఎప్పటికప్పుడు డేటా సేకరిస్తూ స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రమాణాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఇంచార్జి సీఈఒ మోహన్ రావు, జిల్లా టూరిజం అధికారి ఉషశ్రీ, బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కోవూరు నియోజకవర్గ తహసీల్దార్లు మరియు ఎంపీడీఓ లు పాల్గొన్నారు.

---

### ఇంటింటికీ తెలుగుదేశం..

## కల్లూరుపల్లిలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

**- అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**- ప్రజల ఆశీస్సులు సీఎం చంద్రబాబుకి కావాలన్న కోటంరెడ్డి**



**నెల్లూరు, జూలై 3(ఎల్లో సింగం):**

'సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నెల్లూరు నగరంలోని 24వ డివిజన్ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏడాది అనంతరం, ఆ సమయంలో తీసుకున్న అభివృద్ధి చర్యలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ పథకాల ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. "పెన్షన్, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ పంపిణీ పథకాలు మా ఇంటికొచ్చాయి" అని పలువురు స్థానికులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఇంత మంచి పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి" అని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అరవ శాంతి, క్లస్టర్ ఇంచార్జ్ కనపర్తి గంగాధర్, కో-క్లస్టర్ ఇంచార్జ్ కుల్లూరు రాఘవేంద్రరావు, డివిజన్ అధ్యక్షుడు గుండాల రవి, టీడీపీ నాయకులు అరవ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతూ ప్రజలలో విశ్వాసాన్ని కలిగించింది.

---

# అరాచక పాలన నుంచి సుపరిపాలన వైపు

- **సుపరిపాలనకు తొలి అడుగు.. ఇంటింటికి సంక్షేమ సందేశం**
- **సమస్యలు తెలుసుకుంటూ.. కరపత్రాలు పంచుతూ..**
- **విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం..**
- **ప్రజల అభిప్రాయాలకే ప్రాధాన్యం**
- **కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**





**రామచంద్రపురం, జూలై 3(ఎల్లో సింగం):**

ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం రామచంద్రపురం మండలంలోని ఓదూరు గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" రెండో రోజు కార్యక్రమం మంత్రి సుభాష్ ప్రారంభించారు. అనంతరం నరసాపురపు పేట, అగ్రహారం, చోడవరం, యనమదల తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం గావించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులతో మాట్లాడి, కుశల ప్రశ్నలు అడిగి, సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం వారితో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు మంత్రి కు అడుగడుగున హారతులు ఇస్తూ పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రజలకు ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలు అందించి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా ప్రతీ విద్యార్థికి రూ.15 వేల రూపాయలు, దీపం పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఏట మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరిగిందన్నారు. 204 అన్న క్యాంటీన్లు పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంచి 65 లక్షల మంది లబ్ధిదారులకు అందిస్తున్నామని, 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు, పోలీస్ శాఖలో నియామకాలు చేపట్టామని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమ విషయంలో కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభానికి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తూ గూగుల్, టిసిఎస్, హెచ్సీఎల్, సుజలాన్, కనిజంట్, ఎన్టీపీసీ, టాటా, ఎల్జీ తదితర కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు దక్కిందన్నారు. ఈ ఇంటింటి ప్రచారం ద్వారా ప్రభుత్వ కార్యాచరణపై ప్రజల అభిప్రాయాలను సేకరించడంతోపాటు, అనేక అభివృద్ధి పనులకు సంబంధించి వారికి తెలియని విషయాలు తెలియ జేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాకినాడ రామారావు, పెంకే సాంబశివరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు క్లస్టర్లు, బూత్ కన్వీనర్లు, కుటుంబసాధికార సారథులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి,సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో:రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్





**రంపచోడవరం జులై 3 (ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం అరకు నియోజకవర్గం కొట్నాపల్లి పంచాయతీ కొట్నాపల్లి గ్రామంలో నియోజకవర్గం ఇంచార్జి సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో జరిగిన సూపరిపాలన, తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలతో డోర్ టూ డోర్ తిరిగి పథకాలపై ప్రజలకు అడిగి తెలుసుకోవడం జరిగింది అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ప్రజలకు పునర్నిర్మాణ యుగం ప్రారంభమైంది ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం,ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. “సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యం,” అని ఆయన అన్నారు. అరకు అసెంబ్లీ ఇంచార్జి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటి చెప్పాలన్నారు.గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలుమెచ్చిన పాలన అందించామని గణాంకాలతో అందించాలని వివరించారు. అత్యధిక కుటుంబాలకు మేలు చేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఒక్కరికే రూ.15 వేలు చెల్లిస్తే, ఇప్పుడు ఇద్దరికి మించి పిల్లలున్న వారందరికి రూ.30 నుంచి 60వేల వరకు తల్లి ఖాతాలో జమ చేసిన విషయానికి ప్రాధాన్యత వివరించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో చెత్తపన్ను రద్దు చేయడం, పేదల కోసం అన్నక్యాంటీన్లను ప్రారంభిం చడం, నెలవారీ పింఛన్‌ను రూ.నాలుగు వేలకు పెంచడం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, మెగా డీఎస్సీ, ఒంటరి మహిళలకు పింఛన్లు, డ్వాక్రా సంఘాల్లో రుణ వితరణలో ప్రాధాన్యత వంటి అంశాలతో పాటు ఉచితగ్యాస్ పథకమే కాకుండా కొద్దిరోజుల వ్యవధిలోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు అండగా నిలవడం, ఆగస్టు నుంచి మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించేందుకు అడుగులు వేస్తున్నామని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి సియ్యారి దొన్ను దొర,టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ జీసీసీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,గూడ సర్పంచ్ కంబిడి జ్ఞాన ప్రకాష్, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు,బి. బొడ్డపుట్ సర్పంచ్ పాడి బాలన్న, మండల అధ్యక్షులు శతక బొంజుబాబు మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, ఎంపీటీసీ కొమ్మ రమ,మాజీ ఎంపీటీసీ కంబిడి రాంబాబు,అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి కొట్నాపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు,పాతకోట మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం మాజీ బ్యాంకు డైరెక్టర్ టమికె నూకరాజు, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ చప్పాలి శంకర్ రావు, లక్ష్మీపేట మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్, కుమాడ మాజీ సర్పంచ్ కూడ వేంకటరావు, వార్డు మెంబెర్స్ లక్ష్మణ్, నాగబాబు,టీడీపీ మహిళ నాయకురాలు ఎల్ బి కళావతి,క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్ టీడీపీ సీనియర్ నాయకులు తాంగుల ధర్మరావు, బాబురావు,పలాసి అప్పారావు, వైస్ సర్పంచ్ దాసుబాబు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# త్వరలోనే పార్టీ నూతన కమిటీలను ప్రకటిస్తాం

- అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన
- పార్టీ పరిశీలకులతో కలిసి అర్బన్ కార్యాలయంలో సమావేశం
- కమిటీల ఎంపిక తుది దశకు వచ్చిందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం జులై 3 (ఎల్లో సింగం ప్రతినిధి):**

అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలు ఎంపిక తుది దశకు వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పార్టీ సంస్థాగత ఎన్నికల పై అర్బన్ టీడీపీ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు కర్నూల్ అర్బన్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, కుమ్మర సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పోతులయ్య, అనంతపురం నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి నూతన కమిటీల ఎంపికపై చర్చించారు. నగర కమిటీ, క్లస్టర్ ఇన్చార్జిలపై కసరత్తు నిర్వహించారు. ఇప్పటికే నూతన కమిటీలు ఎంపిక తుది దశకు వచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. తొందర్లోనే నగర కమిటీ, క్లస్టర్ ఇంచార్జిలు, మరియు డివిజన్ ఇన్చార్జిలను ప్రకటిస్తామని చెప్పారు. ఇందుకోసం అందరి అభిప్రాయాలు స్వీకరించామని.. పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్క నాయకునికి అన్యాయం జరగదని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# రథయాత్ర ఉత్సవాలు సందర్భంగా వైద్య శిబిరాలు

**సీతంపేట జూలై 3(ఎల్లో సింగం)**

జగన్నాధ రథ యాత్ర ఉత్సవాలు పురస్కరించుకుని పాలకొండ పట్టణానికి భారీ స్థాయిలో భక్తులు రానున్ననేపథ్యంలో విజయ మల్టీ స్పెషల్టీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 5,6,7తేదీల్లో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులువెల్లడిరచారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులతో పరీక్షలు నిర్వహించి ఉచితసేవలు అందించనున్న నేపథ్యంలో అందరూ సద్వినియోగం చేసుకోవాలనికోరారు. గురువారం కూటమి నేతలు, విజయ ఆసుపత్రి ప్రతినిధులు కలిసివైద్య శిబిరానికి కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా తగినఏర్పాట్లకు సహకరించాలని ఆలయ ఈవోను కోరారు.



# 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరానే ప్రభుత్వ లక్ష్యం

**–ప్రతీ నియోజకవర్గానికి 10 వేల సూర్యఘర్ యూనిట్లు మంజూరు**
**–ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కోసం రూ.2.60 లక్షల వ్యయం**
**–నా తొలి సంతకం 45 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు పైనే**
**–మరో 25 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు**
**–ఏలూరులో 3311 కేవీ సబ్ స్టేషన్ భూమిపూజలో మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**మార్కాపురం, జులై 3 (ఎల్లో సింగం ప్రతినిధి):**

24 గంటల నాణ్యమైన విద్యుత్ ను నిరంతరాయంగా అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురం పరిధిలోని ఏలూరు గ్రామంలో 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు గురువారం నాడు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ఔ% లో ఓల్టేజ్ సమస్యలను నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రజలతో పాటు రైతులకు, పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని తెలిపారు. ఇందుకుగాను ప్రకాశం జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత 6 కొత్త సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాట్లు మంత్రి వివరించారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను ప్రజలతో పాటు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. రూ.3.90 కోట్లతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ తో చుట్టుపక్కల ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. పీఎం కుసుమ్ పథకంలో భాగంగా%ఔ% రైతులకు పగటి పూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను సరఫరా చేస్తామన్నారు. గతంలోలాగా.. రైతులు అర్ధరాత్రి సమయాల్లోనూ, తెల్లవారుజామున పొలాలకు వెళ్లి విద్యుత్ వినియోగించేకునే అవసరం ఇకపై ఉండదని మంత్రి గొట్టిపాటి తెలిపారు. పీఎం కుసుమ్ పథకంలో భాగంగా%ఔ% రైతులకు పగటి పూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను సరఫరా చేస్తామన్నారు. గతంలోలాగా.. రైతులు అర్ధరాత్రి సమయాల్లోనూ, తెల్లవారుజామున పొలాలకు వెళ్లి విద్యుత్ వినియోగించేకునే అవసరం ఇకపై ఉండదని మంత్రి గొట్టిపాటి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు సుమారు 70 వేల వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామని తెలిపిన ఆయన.., ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కోసం మూడు స్తంభాలు, ఒక ట్రాన్స్ ఫార్మర్, కండక్టర్ తో కలిపి%ఔ% రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.2.60 లక్షల ఖర్చు చేస్తుందని చెప్పారు.

### ప్రతీ ఇంటా సూర్యఘర్ కావాలి

పునరుత్పాదక విద్యుత్ వినియోగంలో అందరినీ భాగస్వాములను చేసేందుకు కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలను రాష్ట్ర ప్రజలందరూ వినియోగించుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలోనూ 10,000 సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 1కేడబ్ల్యు, 2కేడబ్ల్యు, 3కేడబ్ల్యు కెపాసిటీ కలిగిన సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కో కిలో వాట్ కు రూ.30 వేలు సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు.. సూర్య ఘర్ ద్వారా పూర్తి ఉచితంగా సొలరైజేషన్ చేసుకోవచ్చని తెలిపారు. బీసీలకు అయితే కేంద్రం ఇచ్చే సబ్సిడీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.20,000 సబ్సిడీ బీసీలకు అయితే కేంద్రం ఇచ్చే సబ్సిడీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.20,000 సబ్సిడీ అందిస్తుందని మంత్రి వివరించారు. సోలార్ వినియోగం పెరిగితే విద్యుత్ ఛార్జీలు కూడా తగ్గి ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డితో పాట పలువురు కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి గురించి మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్త

- మేయర్ వసీంకు అర్బన్ టీడీపీ నేతల హెచ్చరిక
- ఆయన మీలాగా ఏదిపడితే అది మాట్లాడరు
- మీరు మంచి చేసి ఉంటే 11సీట్లకు ఎందుకు పరిమితం అవుతారు
- ముందు అనంత ఫోబియా నుంచి బయటకొచ్చి చూడు




**అనంతపురం ఎల్లో సింగం ప్రతినిధి:-**

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురించి మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు మేయర్ వసీంని హెచ్చరించారు. బుధవారం రోజు మేయర్ వసీం చేసిన వ్యాఖ్యల మీద టీడీపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. అర్బన్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, కార్పోరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ రాజారావులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ బుద్ధి లేని పనులు చేస్తున్నాడు కాబట్టే ఆయనకు బుద్ధి లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపెట్టిపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలో మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ఇలాంటి సమయంలో రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో లాంటి కార్యక్రమాలు పెడితే ఎవరైనా ఇలాగే మాట్లాడుతారన్నారు. మీరు చెప్పినట్టుగా ఐదేళ్లలో మీరు అంత మంచి చేసి ఉంటే ఎందుకు 11సీట్లకు పరిమితం చేస్తారని ప్రశ్నించారు. వసీం మేయర్ గా ఎన్నికై నాలుగేళ్లు గడిచినా ఇంకా ఆయన అంకుల్ అనంత వెంకట్రామిరెడ్డి ఫోబియా నుంచి బయటకు రావడం లేదన్నారు. పైగా వైసీపీకి కనీసం ప్రతిపక్షం కూడా లేదన్న సంగతి తెలుసుకోవడం లేదన్నారు. మీరు అధికారంలో ఉండగా ఏ ఒక్కరికీ మంచి చేయలేదు కాబట్టే ప్రజలు మాకు అధికారం ఇచ్చారన్నారు. మరీ ముఖ్యంగా మీ అంకుల్ తో పాటు మీరు చేసిన అవినీతికి చెంపపెట్టులా అర్బన్ నియోజకవర్గంలో ప్రజలు తీర్పునిచ్చారన్నారు. గతంలో ఎవరికీ రానంత మెజార్టీతో దగ్గుపాటి ప్రసాద్ ను గెలిపించారన్నారు. ప్రజలు ఆయనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏడాది కాలంలోనే మార్పు ఎలా ఉంటుందో చూపించారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 118కోట్ల రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. పార్టీలు చూడకుండా, రాజకీయాలు చేయకుండా నగరంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. మా పార్టీ కక్ష సాధింపులకు పాల్పడితే వైసీపీ నాయకులు ఇంత స్వేచ్ఛగా బయట ఎలా తిరుగుతున్నారు అన్నారు. ఇప్పటికే మీరు నగరపాలక సంస్థలో అవినీతి గురించి విచారణ జరుగుతోందని.. మీతో పాటు అనంత వెంకట్రామిరెడ్డి కూడా దీని నుంచి తప్పించుకోలేరన్నారు. మీలాగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఏదిపడితే అది మాట్లాడరని.. ఆయన వాస్తవాలు ఉంటేనే మాట్లాడుతారన్నారు. ఇప్పటికైనా మేయర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టీడీపీ నాయకులు సూచించారు.

# సైనికుడికి బొబ్బిలి బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

బొబ్బిలి ప్రజా పితా బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం సంస్థ కేంద్రం ఇన్ ఛార్జ్ బీకే రాజేశ్వరి అక్కయ్య గురువారం ఉదయం బ్రహ్మ కూమారిస్ దివ్యానుభూతి జ్ఞాన మందిరం బొబ్బిలి లో బీఎస్ఎఫ్ జవా న్ కు ఘన స్వాగతం పలికారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో హెడ్ కానిస్టేబుల్ గా సేవ చేస్తున్న బొబ్బి లి బ్రహ్మ కుమారీస్ సంస్థకు చెందిన బి.కె.అప్పారావు సెలవుపై వచ్చారు. ఆపరేషన్ సిందూర్ లో పాకిస్థాన్ ఆర్మీ తో ఎదురు కాల్పులు జరిపి మన భూ భా గంలోకి మిలిటెంట్లు చొరబడకుండా కాపా డుతూ పాకిస్థాన్ డ్రోన్లను ధ్వంసం చేసి సిందూర్ ఆపరేషన్ లో భరతమాత బిడ్డ అని నిరూపించుకు న్నారు. 134 బెటాలి యన్ బీఎస్ఎఫ్ లో విశేష సేవలను చేస్తున్న అప్పారావు వారి పరివారం తో సంతోషాన్ని పంచు కోవడానికి స్వగ్రామం బొబ్బిలి వచ్చారు. జమ్మూ , కాశ్మీర్ లో 15 సంవత్సరాల సర్వీస్ అనుభవం కలిగి, మిలిటెంట్లు ను ఎన్ కౌంటర్ చేయడంలో మంచి అనుభవం,ఇటువంటి సైనికుడు ఉండ టం ఎంతో సంతోషం గా బొబ్బిలి బ్రహ్మ కుమారీస్ సంస్థ సభ్యులు సన్మాన సత్ కార్యం చేసి అభినందనలు తెలి యజేశారు. ఈ సంద ర్భంగా బీఎస్ఎఫ్ జవాన్ అప్పారావు మాట్లాడుతూ నేను ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని నాతో ఉన్న సైనికులకు ఎటువంటి నష్టం కలగకుండా సక్సెస్ అవ్వడానికి ముఖ్య కారణం బ్రహ్మ కుమా రీస్ సెంటర్ లో నేర్పు తున్న రాజ యోగ మెడిటేషన్ లో శిక్షణ తీసుకొని నిత్యం ఆచరించడం వలన నన్ను నేను కాపాడు కుంటూ, నా తోటి సైనికులను కాపాడు కోగలిగాను నా ఆత్మ విశ్వాసం తో తోటి సైనికులకు ఆత్మ విశ్వాసాన్ని కలిగించి పాకిస్తాన్ తో కాల్పులు చేసి ఆపరేషన్ సిందూర్ సక్సెస్ చేసి మేం అంతా సేఫ్ గా సురక్షితంగా తిరిగి మి ముందు నిలబడటానికి కారణం రాజ యోగ మెడిటేషన్ చేయడం అని ,ప్రతి ఒక్కరూ ఈ రాజయోగ మెడిటేషన్ నేర్చుకొని వారి వారి ఆత్మ విశ్వాసాన్ని బలోపేతం చేసుకొని ఆరోగ్యంగా ఆనందంగా ఉంటూ ఏ పరిస్థితి నైనా ఎదుర్కోవచ్చునని తెలిపారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న ప్ర తి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వానిది సుపరిపాలన తో పాటు సూపర్ పాలనా

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్

**రంపచోడవరం జూలై 3(ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, రాజవొమ్మంగి గ్రామంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష విజయభాస్కర్ గారు కూటమి పార్టీల శ్రేణులతో కలిసి సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సుపరిపాలన తొలి అడుగు సంబంధించిన కరపత్రాల తో డోర్ టూ డోర్ తిరిగి పథకాల పై ప్రజలకు అందుతున్న తీరును అడిగి తెలుసుకొని గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇది "సుపరిపాలన తో పాటు సూపర్ కూడా అని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల పై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడప గడపకూ చంద్రబాబు నాయుడు గారి సంకల్పాన్ని ప్రజలకు చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జీసిసి డైరెక్టర్ గొర్లె సునీత, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన సావిత్రి, మోహన్, షేక్ బాబ్జి, పి సత్తిబాబు, శెట్టి మధు తదితరులు కూటమి పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

బొబ్బిలి గురుకుల పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే బేబినాయన కోరారు. గురువారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మంత్రి నారా లోకేష్ తో మాట్లాడుతూ బొబ్బిలిలో ఉన్న గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం రూ. 4.30 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలన్నారుఅభివృద్ధి పనులకు గాను ప్రతిపాదనలు తయారుచేసి మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే బేబినాయన అందజేశారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందించి పాఠశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బేబినాయన కృషిని అభినందిస్తూ తప్ప కుండా ప్రభుత్వం తరపున తమ పూర్తి సహకారం అందిస్తానని త్వరలోనే నిధులు కేటాయిస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు..

# ఘనంగా మెకానిక్ దినోత్సవం

**చల్లపల్లి::: జులై 3::ఎల్లో సింగం న్యూస్**



చల్లపల్లి : చల్లపల్లి మోటార్ సైకిల్ మెకానికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆటోనగర్ ప్రాంతంలో మెకానిక్ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని ముఖ్య అతిథిగా పాల్గొని అసోసియేషన్ నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూ వీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నబీఘోరి, చల్లపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లూరు ప్రేమ్ చంద్, తుమ్మల చంద్రశేఖర్, ఆటోనగర్ అసోసియేషన్ నాయకులు అన్వర్ భాషు, నాయకులు ఉస్మాన్ షరీఫ్, రాజన్, బాబూరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాలకు చెందిన మెకానిక్ లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెకానిక్ సమస్యల పరిష్కారానికీ, సంక్షేమానికి కృషిచేయాల్సిందిగా మెకానిక్ లు విజ్ఞప్తి చేశారు. సీనియర్ ట్రాక్టర్ మెకానిక్ ఉప్పు శివాజీని మెకానిక్ దినోత్సవం సందర్భంగా సన్మానించారు.

# రేపు అల్లూరి 128వ జయంతి

## సన్మానం అందుకోనున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ:జులై 3::ఎల్లో సింగం న్యూస్**

రేపు సాయంత్రం 6గంటలకు విజయవాడలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా జరుగనున్నాయి. విజయవాడలోని అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక సంఘం ఆవరణలోని శ్రీ గోకరాజు గంగరాజు కళ్యాణ మండపంలో శ్రీ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక సంఘం, శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, విశిష్ట అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా అవనిగడ్డ శాసనసభ్యులు, రాష్ట్ర అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, విజయవాడ మాజీ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్, వరల్డ్ మార్షల్ ఆర్ట్స్ వరల్డ్ ఛాంపియన్, పర్వతారోహకులు భూపతి రాజు అన్విష్ వర్మ, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ డిజేపీఎస్ రాజు సన్మానం అందుకోనున్నారు.

# శ్రీకాళహస్తిలో వరల్డ్ మెకానిక్ డే

- మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ
- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొనడం విశేషం
- మెకానిక్ వృత్తికి గౌరవం, గుర్తింపు కోసం ఐక్యంగా మెకానిక్ సంఘం
- స్థానిక మెకానిక్‌ల సమస్యలపై చర్చలు, పరిష్కారాలకు ఎమ్మెల్యే హామీ





**శ్రీకాళహస్తి, జూల్కై 3(ఎల్లో సింగం)**

వరల్డ్ మెకానిక్ డే సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిం. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొని మెకానిక్‌లు నిర్వహించిన ఐక్యతా ర్యాలీకి సంఘీభావం తెలిపారు. ర్యాలీ ప్రారంభమై పట్టణ ప్రధాన వీధుల ద్వారా సాగి, మెకానిక్ వృత్తికి గౌరవం, గుర్తింపు కోసం నినాదాలు చేస్తూ ప్రజలకు చైతన్యం కల్పించేలా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మెకానిక్‌లు సమాజానికి అవసరమైన కీలక సేవలందిస్తున్నారని, వారి అభ్యున్నతికి ప్రభుత్వ స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు, ఆరోగ్య బీమా ప్రయోజనాల సాధనకు తన స్థాయిలో ప్రయత్నిస్తానని చెప్పారు. అనంతరం మెకానిక్ వృత్తిలో ఎదురవుతున్న సమస్యలు, వృత్తిపరమైన బీమా, ఆరోగ్య సేవలు, శిక్షణావకాశాలు వంటి అంశాలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో మెకానిక్ సంఘం సభ్యులు చర్చించారు. యూనియన్ తరపున ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ మొమెంటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ యూనియన్ ప్రతినిధులు, సంఘ నాయకులు, యువ మెకానిక్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించారు

- ఏడాది పాలనలో ఎమ్మెల్యే దగ్గుపాటి పనితీరుపై ప్రజల ప్రశంసలు
- చంద్రబాబు నగర్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
- మాట ఇస్తే దానిమీద నిలబడే నాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి.. చంద్రబాబు కాలనీవాసులు
- తాడేపల్లి కొంపలో కూర్చొని జగన్ పాలన సాగించాడు
- చంద్రబాబు ప్రజల మధ్య ఉండి, ప్రజల కోసం పనిచేస్తున్నారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం జూల్కై 3(ఎల్లో సింగం)**

30 ఏళ్ల సమస్యకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారని అనంతపురం అర్బన్ నియోజకవర్గం రుద్రంపేట పంచాయతీ పరిధిలోని చంద్రబాబు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలన తొలి అడుగు- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఆయన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. తమకు ప్రభుత్వం నుంచి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని కొందరు చెప్పగా మరికొందరు స్థానికంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే కొన్ని కారణాలతో పథకాలు అందని వారి వివరాలను కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి సేకరించారు. మరోవైపు గతంలో మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించిన సమయంలో తమకు ట్రాన్స్ ఫార్మర్ సమస్య ఉందని ఓ మహిళ చెప్పగా దానిని పరిష్కరించడంతోపాటు కాలనీలో విద్యుత్ లైన్లన్నీ మార్చివేశారు. దీనిని గుర్తు చేస్తూ మాట ఇస్తే దానిమీద నిలబడే నాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి అని కాలనీవాసులు అన్నారు. ఒక మహిళ ఒకింత ఉద్వేగంగా మాట్లాడుతూ గతంలో తన ఇంటి పక్కన ట్రాన్స్ ఫార్మర్ ఉందని ప్రాణాపాయ స్థితిలో ఉన్నామని చెబితే మీరు ఐదు మంది చచ్చిపోతారంటే ట్రాన్స్ ఫార్మర్ మార్చాలా అంటూ ఎగతాళి చేశారని గుర్తు చేసుకున్నారు. అదే ఎమ్మెల్యే దగ్గుపాటికి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సమస్యను పరిష్కరించాలన్నారు. తాము ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఏడాది కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని అన్నారు. అన్నదాత సుఖీభవ, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలను రెండు నెలల లోపు అమలు చేస్తామని స్పష్టం చేశారు. గతంలో జగన్ రెడ్డి తాడేపల్లి కొంప నుంచి పాలన సాగిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. అమరావతి నిర్మాణం పూర్తి చేయకుండా మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించారని కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే 40 వేల కోట్లకు పైగా అమరావతిలో ఖర్చుచేసి వేగంగా నిర్మాణం చేపడుతున్నారన్నారు. 2029 కంతా అమరావతి నిర్మాణం పూర్తవుతుందన్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు విషయంలో గత ఐదేళ్లలో ఒక అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు 2027 కల్లా పూర్తి చేసే విధంగా పనులు చేస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చారని 8.50 లక్షల మందికి ఉద్యోగాలు కూడా కల్పించారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించి 2,500 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు వస్తున్నాయని తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ ఇచ్చారన్నారు. గతంలో తాము చేసిన అభివృద్ధిని సరిగా చెప్పుకోలేకపోయామని... ఈసారి ఆ తప్పు జరగనివ్వమని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జయరాం నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దీన్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, మాజీ కార్పొరేటర్ రాజారావు, సరళ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర సెక్రెటరీ మోహన్ కుమార్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, బాలప్ప, ఎస్ఎం భాష, వేలూరు మారుతి నాయుడు, ఈడిగ నాగభూషణం, వెంకటరాముడు, కొత్తకోట కాసిం, కదిరప్ప, వడ్డే భవాని, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం



**తిరుపతి, 2025, జూలై 03:**

శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవాన్ని శ్రీవారి మెట్టు సమీపంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకుంది. అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బల్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకువస్తారు . ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు భజన బృందాలు భజనలు కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, తదితర అధికారులు,శ్రీవారి సేవకులు అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట జూలై 3(ఎల్లో సింగం)**

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. గురువారం సీతంపేట మండలం కుసిమిగ్రామంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు వరి పెసులు మినుములు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని అన్నారు. గిరిజన రైతులకు పూర్తి స్థాయిలో విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుం టున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఎఎంసి చైర్మన్ సంధ్యారాణి నిమ్మిక నాగేశ్వరరావు క్లస్టర్ ఇంఛార్జి ఎన్ చంద్రశేఖర్ హెచ్ ప్రసాద్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**చల్లపల్లి జులై 3ఎల్లో సింగం న్యూస్**

చల్లపల్లి గ్రామానికి చెందిన వేముల హరికృష్ణ సన్ అఫ్‌సుబ్బారావు, ఏ /48.సీ //గౌడ, అను అతను అక్రమంగా పి డి ఎస్‌రేషన్ బియ్యం కలిగి ఉన్నట్లు రాబడిన సమాచారం ప్రకారం .డి ఎస్ పి టీ విద్యశ్రీ గారి టీమ్ ఆధ్వర్యంలో చల్లపల్లి ఎస్ ఐగారు సదరు హరికృష్ణ ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండీ 240 కేజీల రేషన్ బియ్యం సీజ్ చేయడమైనది.

# విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వము ఏ ఎల్ ఐ ఎం సీ ఓ ద్వారా వీల్ చైర్స్ ట్రై సైకిల్స్ వినికిడి యంత్రాలుతదితర ఉపకరణాల పంపిణీ





**చిత్తూరు,జూలై 03/ఎల్లో సింగం**

గురువారం చిత్తూరు పివికేఎన్ డిగ్రీ కళాశాలలో జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వము మరియు ఏ ఎల్ ఐ ఎం సీ ఓ ద్వారా వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, తదితర ఉపకరణాలను పంపిణీ చేసి కార్యక్రమానికి కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రివర్యులు రాందాస్ అధవాలే విచ్చేయగా, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిత్తూరు ఎంపీ డా. దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడల్, వీఆర్వో కె.మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు కృషి కారణంగా కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిందని తెలిపారు గౌరవనీయులైన ప్రధానమంత్రి "సబ్కా సాథ్, సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ మరియు సబ్కా ప్రయాస్' మంత్రాన్ని దీని కోసం గ్రహించి భారతదేశం ఏ 75 ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'ను దృష్టిలో ఉంచుకుని, మా మంత్రిత్వ శాఖలోని వికలాంగుల సాధికారత విభాగం వికలాంగుల సామాజిక సాంస్కృతిక విద్యా మరియు ఆర్థిక సాధికారత కోసం మరియు వారి సమగ్ర అభివృద్ధిని నిర్ధారించే విధంగా వారికి సమ్మిళితమైన మరియు అందుబాటులో ఉండే వాతావరణాన్ని సృష్టించడానికి వివిధ కేంద్రీకృత పథకాలను అమలు చేస్తోంది వికలాంగుల హక్కుల చట్టం, 2016 27.12.2016 నుండి అమలు చేయబడింది. దీని కింద వైకల్య వర్గాలను 7 నుండి 21కి పెంచారు. ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లను 3 శాతం నుండి 4 శాతానికి పెంచారు. ప్రభుత్వ సహాయంతో పనిచేసే ఉన్నత విద్యా సంస్థలలో రిజర్వేషన్లను 3 శాతం నుండి 5 శాతానికి పెంచారు. వికలాంగులకు అందుబాటులో ఉండే వాతావరణాన్ని కల్పించడానికి, మా ప్రభుత్వం సుగమ్య భారత్ అభియాన్ ను ప్రారంభించిందని, దీని కింద, దేశవ్యాప్తంగా 1314 ప్రభుత్వ భవనాలను అందుబాటులోకి తీసుకురావడానికి ఇప్పటివరకు రూ.563.85 కోట్లు విడుదల చేయబడ్డాయన్నారు. మొత్తం 35 అంతర్జాతీయ మరియు 55 దేశీయ విమానాశ్రయాలను అందుబాటులోకి తెచ్చారు. 709 రైల్వే స్టేషన్లు, 8695 బస్సులు మరియు 637 వెబ్సైట్లను అందుబాటులోకి తెచ్చారన్నారు. 19 ప్రైవేట్ న్యూస్ ఛానెల్లు పాక్షికంగా అందుబాటులో ఉన్న వార్తా బులెటిన్లను ప్రసారం చేస్తున్నాయి 8.34 లక్షల పాఠశాలల్లో ర్యాంప్లు హ్యాండ్రైల్లు మరియు అందుబాటులో ఉండే టాయిలెట్లు ఏర్పాటు చేయబడ్డాయని 42,348 బస్సులను పాక్షికంగా అందుబాటులోకి తీసుకురావడం జరిగింది మరియు 8695 బస్సులను పూర్తిగా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని యాక్సెసిబుల్ ఇండియా ప్రచారం కింద 38 భవనాలకు రూ.29 కోట్ల 60 లక్షలు విడుదల చేయబడ్డాయన్నారు విద్యా సాధికారత దిశగా మా ప్రభుత్వం స్కాలర్షిప్ పథకం కింద 2.81 లక్షల మంది వికలాంగ విద్యార్థులకు రూ.921.50 కోట్ల విలువైన స్కాలర్షిప్లను అందించిందని స్కాలర్షిప్ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పంపుతారన్నారు. ఆంధ్రప్రదేశ్లోని 7093 మంది వికలాంగులకు రూ.45.25 కోట్ల విలువైన స్కాలర్షిప్లను అందించారన్నారు. డి డి పథకం కింద 3.84 లక్షల మంది లబ్ధిదారులు రూ.951.77 కోట్లకు పైగా ప్రయోజనం పొందారని ఆంధ్రప్రదేశ్లో, రూ. 193.92 కోట్ల ద్వారా 60488 మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూరిందన్నారు. : డి డి ఆర్ సీ పథకం కింద, 443 జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాలకు రూ.56.59 కోట్లు విడుదల చేశారు ఆంధ్రప్రదేశ్లోని 28 : డి డి ఆర్ సీలకు రూ.5.02 కోట్లు విడుదల చేశారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక 2015 మార్చి 21 నుండి ప్రారంభించబడింది ఇప్పటివరకు 1.42 లక్షల మంది దివ్యాంగ విద్యార్థుల శిక్షణ కోసం రూ 157.52 కోట్లుఉపయోగించబడ్డాయన్నారు ఆంధ్రప్రదేశ్ 1432 మంది దివ్యాంగులకు రూ1 కోటి 49 లక్షలతో శిక్షణ ఇచ్చారు దేశంలోని అన్ని దివ్యాంగజనుల కేంద్రీకృత డేటా బేస్ను రూపొందించడానికి యూ డి ఐ డి (ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు)ప్రాజెక్ట్ అమలు చేయబడిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలోని 777 జిల్లాల్లో యూ డి ఐ డి ప్రాజెక్ట్ అమలు చేయబడిందన్నారు. ఇప్పటివరకు 1 కోటి 22 లక్షలకు పైగా యూ డి ఐ డికార్డులు జారీ చేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్లో 9.59 లక్షల యుడిఐడి కార్డులు తయారు చేయబడ్డాయన్నారు. దేశంలో భారతీయ సంకేత భాషలో పరిశోధన మరియు శిక్షణ కోసం ఢిల్లీలో ఒక ప్రత్యేక సంస్థ స్థాపించబడింది. %ూూ% నిఘంటువు మొత్తం 10000 పదాలతో అభివృద్ధి చేయబడింది. ప్రస్తుతం దీనికి 2500 పదాలు జోడించబడ్డాయి. మరియు ఈ నిఘంటువును 10 భాషలలో కూడా అభివృద్ధి చేస్తున్నారు. మొబైల్లో ఉంచుకోవడానికి %ూూ% నిఘంటువు కోసం సైన్ లెర్న్ అనే యాప్ కూడా తయారు చేయబడింది. దీని కారణంగా బధిరులు ప్రయోజనం పొందుతున్నారు. 1 నుండి 5తరగతి వరకు ఉన్న పాఠ్యపుస్తకాలను %ూూ% (డిజిటల్ ఫార్మాట్)గా మార్చడానికి ఎన్ సీ ఈ ఆర్ టీ తో ఒప్పందం కుదిరింది. దీని కింద, 1 నుండి 5 తరగతి వరకు ఉన్న పుస్తకాలు ఇప్పటికే అనువదించబడ్డాయి మరియు ప్రస్తుతం అనువాద పని భావన ఆధారంగా జరుగుతోంది, నెప్ 2020 ఆధారంగా 1-3 తరగతికి చెందిన కొత్త ఎన్ సీ ఈ ఆర్ టీపాఠ్యపుస్తకాలు కూడా %ూూ%గా మార్చబడ్డాయి మరియు ప్రత్యేక %ూూ% ఛానెల్ పి ఎం ఈ - విద్యఛానల్ నంబర్ 31 లో ప్రసారం చేయబడుతున్నాయి. 6-8 తరగతి కోసం 180 కాన్సెప్ట్ వీడియోలను అభివృద్ధి చేసి ప్రచురించారు. 10వ తరగతి కోసం 500 కాన్సెప్ట్ వీడియోల లక్ష్యం పురోగతిలో ఉందన్నారు. దేశంలోని దివ్యాంగ క్రీడాకారులు ప్రపంచ స్థాయి శిక్షణ పొందగలిగేలా మరియు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం ద్వారా దేశానికి గర్వకారణంగా నిలిచే విధంగా గ్వాలియర్లో వైకల్య క్రీడా కేంద్రం స్థాపించబడింది. ఈ కేంద్రాన్ని గౌరవనీయులైన ప్రధానమంత్రి 2 అక్టోబర్ 2023న ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఉన్న %ూూ×వీజూ%ను రూ.324.95 కోట్ల వ్యయంతో ఆధునీకరించారు ఇది %ూూ×వీజూ% ఉత్పత్తి సామర్థ్యాన్ని 2.5 రెట్లు పెంచిందన్నారు. %ూణఖ్రూ% పథకం కింద, 2014-15 నుండి 18,819 శిబిరాలు నిర్వహించబడ్డాయి మరియు 31.59 లక్షలకు పైగా దివ్యాంగజనులకు రూ. 2480. 74 కోట్లకు పైగా విలువైన సహాయక పరికరాలు పంపిణీ చేయబడ్డాయి ఈ దిశలో 10 గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడా సృష్టించబడ్డాయి ఆంధ్రప్రదేశ్లో 446 శిబిరాలను నిర్వహించడం ద్వారా రూ.127 కోట్ల 64 లక్షల విలువైన సహాయక పరికరాలు 1 లక్ష 18 వేలకు పైగా లబ్దిదారులకు పంపిణీ చేయబడ్డాయి. అర్జున్ పోర్టల్ ద్వారా దివ్యాంగజనులు ఇప్పుడు ఆన్లైన్ మోడ్ ద్వారా సహాయక పరికరాల కోసం సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు అర్జున్ పోర్టల్ ద్వారా లబ్దిదారులను నమోదు చేయడం ద్వారా %ూణఖ్రూ% పథకం కింద పరికరాల పంపిణీలో పారదర్శకత ఉంది మరియు దివ్యాంగజనులు కోరుకున్న పరికరాలను పొందడంలో సులభతరం చేయబడింది జాతీయ పయోశీ యోజన భారతదేశంలోని సీనియర్ సిటిజన్ల జనాభా 10.38 కోట్లు దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో 70% కంటే ఎక్కువ మంది సీనియర్ సిటిజన్లు నివసిస్తున్నారు సీనియర్ సిటిజన్లలో ఎక్కువ శాతం (5.2%) వృద్ధాప్యానికి సంబంధించిన ఏదో ఒక రకమైన వైకల్యంతో బాధపడుతున్నారు. ప్రభుత్వం ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించింది మరియు గౌరవనీయ ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో మా మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 1 2017న జాతీయ వయోశీ యోజనను ప్రారంభించింది, దేశంలోని సీనియర్ సిటిజన్లకు సరళమైన దైనందిన జీవితం మరియు సాధికారత కోసం కృషి చేస్తోందన్నారు. మా మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా 'ప్రధాన మంత్రి దివ్యశేఖ కేంద్ర'ను ప్రారంభించింది మరియు దీనిని వేగంగా విస్తరిస్తోంది. ఈ కేంద్రాల ద్వారా, మన సీనియర్ సిటిజన్లు 'రాష్ట్రీయ వయోశ్రీ యోజన' ప్రయోజనాలను కూడా పొందవచ్చు మరియు మన దివ్యాంగజనులు భారత ప్రభుత్వ %ూణూ% పథకం ప్రయోజనాలను కూడా పొందవచ్చు. 'ప్రధాన మంత్రి దివ్యశ కేంద్రం ద్వారా, అర్హత కలిగిన లబ్దిదారులు తమకు సమీపంలోని కేంద్రం నుండి ఉచిత సహాయక పరికరాలను పొందవచ్చు. కేంద్రాల గురించి సమాచారం %ూూ×వీజూ% వెబ్సైట్లో అందుబాటులో ఉంది. ఇప్పటివరకు, దేశవ్యాప్తంగా 73 %ూవీణఖ%లు ప్రారంభించబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్లోని చిత్తూరు జిల్లాలో: ఏ డి పి మరియుఆర్ వి వై పథకం కింద నిర్వహించిన పరీక్షా శిబిరాల నుండి మొత్తం 3505 మంది లబ్ధిదారులను (%ూణూ%-2308 మరియు %=వ్%- 1197) గుర్తించారు గుర్తించబడిన లబ్ధిదారులకు సుమారు 04 కోట్ల 68 లక్షల 90 వేల విలువైన 8916 సహాయక పరికరాలు (ఏ డి పి -4245 మరియు %=వ్%-4671) పంపిణీ చేయబడతాయి. ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరులో పంపిణీ చేయబడిన మొత్తం సహాయక పరికరాల వివరాలు మొదలైనవి విభిన్న ప్రతిభావంతులకు మరియు వయోద్దుద్దులకు మొత్తము 8916 మంది కి విలువ కలిగిన రూ.4.69 కోట్లు విలువ కలిగిన పరికరాలను పంచడమైనది. ఈ సహాయక పరికరాల ద్వారా లబ్దిదారులను స్వావలంబన మరియు సాధికారత పొందేలా చేయాలనే లక్ష్యాన్ని సాధించవచ్చు మరియు వారు సమాజంలోని ప్రధాన స్రవంతితో అనుసంధానించబడతారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మీ అందరినీ మరోసారి అభినందిస్తున్నానన్నారు

ఇంచార్జ్ మినిస్టర్ మాట్లాడుతూ సమాజంలో బుద్ధి మాంద్యం అంగ వైకల్యం కలిగిన వారికి సహాయం అందించడానికి ప్రభుత్వముతో కలిసి కొన్ని స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయని, అందులో అలింకో సంస్థ ఒకటని అని తెలిపారు. సామాన్య ప్రజలతో ఏమాత్రం తీసిపోరని నమ్మకం కలిగించేలా వారికి ఉపకారణాలను అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంగవైకల్యం కలిగిన వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా రూ.6,000, రూ.10,000 మరియు రూ.15,000లు పెన్షన్ల అందజేయడం జరుగుతున్నదని,ఈ ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని తెలిపారు దీంతోపాటు అంగవైకల్యం కలిగిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ట్రై సైకిళ్ళు, బ్యాటరీ సైకిల్ లు అందించడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు సహాయం అందించడానికి ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేస్తుందని తెలిపారు. చిత్తూరు ఎంపి మాట్లాడుతూ బుద్ధిమాంద్యం, అంగ వైకల్యం కలిగిన వారికి కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా ఉపకారణాలను అందించడంలో భాగంగా గత డిసెంబర్లో ఒక వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు. అలింకో సంస్థ ద్వారా అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేసి వారికి కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రూ.4.69 కోట్లతో జిల్లాలోని 3,678 మందికి ఉపకరణాలను అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే ఉపకారణాల ద్వారా విభిన్న ప్రతిభవంతులు సామాన్య ప్రజలతో సమానంగా జీవనం గడపాలని ఆశిస్తున్నానని తెలిపారు. చిత్తూరు శాసనసభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా చిత్తూరు నియోజకవర్గంలోని 60 సంవత్సరాలు దాటిన వయో వృద్ధులకు మరియు విభిన్న ప్రతిభావంతులకు ఉపకారణాలను అందించడం జరిగిందని, చిత్తూరు నియోజకవర్గం సంబంధించి 68 మందికి ట్రై సైకిల్లు, 383 మందికి హీరింగ్ ఎయిడ్స్, 17 మందికి వీల్ చైర్స్ 110 టచ్ ఫోన్స్, 62 వాకింగ్ స్టిక్స్, 97 మందికి బ్లైండ్ వాకింగ్ స్టిక్స్, మొత్తం 970 మందికి ఉపకరణాలు అందించడం జరిగిందని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు

# ప్రజా సంక్షేమం కోసం తొలి అడుగు

## టిడిపి నేత కోళ్ల వెంకటరమణ ముందడుగు





**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 3**

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలంలో గురువారం కృపారిపాలెంలో తొలి అడుగు కార్యక్రమాన్ని దేవాడ, మసివాని పాలెం, చీడివలస, గ్రామాలలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి మాజీ మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ ఆధ్వర్యంలో, నిర్వహించారు ఈ సందర్భంగా కోళ్ల వెంకటరమణ, మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 12 నెలల వ్యవధిలో అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందని గత కాలంలో విధ్వంసమే తప్ప అభివృద్ధి ఏ కోసానా కనిపించలేదని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు లాంటి ముఖ్యమంత్రి కావాలని ఇది ప్రజా ప్రభుత్వమే తప్ప ప్రతికార ప్రభుత్వం కాదని అన్నారు ఎన్నికల హామీల్లో ఇచ్చిన మేనిఫెస్టోలో మాట ప్రకారం గా తొలి సంతకం డీఎస్సీ 4000 సార్వత్రిక ఫంక్షన్ చేసి చూపించారని అలానే అన్నా క్యాంటీన్ల పునర్ ప్రారంభం విద్యార్థులకు విద్యా దీవెన ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు కూడా అమలు చేసి కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపించారని అన్నారు గ్రామాలలో ఎవరికి ఏ సమస్య నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లే విధంగా వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రారంభించారని అన్నారు తదుపరి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వంపై అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో చీడివలస సర్పంచ్ చలుమూరు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పొట్నూర్ వెంకటరత్నాజీ, యూనిట్ ఇంచార్జ్ గొంప దుర్గా ఉమేష్, కొత్తవలస మేజర్ పంచాయతీ గ్రామ పార్టీ అధ్యక్షులు పప్పు అప్పలరాజు, యువ నాయకులు పంచదార్ల శ్రీను, చలమూరు నాయుడు మిగతా టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది...

# పట్టిసీమ ద్వారా గోదావరి జలాల విడుదల

- రైతులకు మరో ఊరట కలిగించిన మంత్రి నిమ్మల రామానాయుడు
- గోదావరిలోకి వరదల నేపథ్యంలో జలాల విడుదల
- సాగునీటి సంఘాల నేతల హర్షం
- రైతులకు గోదావరి నీరు అందించడంలో కూటమి ప్రభుత్వ కృషికి ప్రశంసలు



**కృష్ణా, జూల్కె 3(ఎల్లో సింగం):**

గోదావరిలోకి వరదల ప్రవాహం రావడంతో, గురువారం మధ్యాహ్నం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి గోదావరి జలాలను శాస్త్రయుక్త పూజా కార్యక్రమాలతో పంపులు స్విచ్ ఆన్ చేసి కృష్ణా డెల్టాకు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటి సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ, రైతులకు నీటి తక్కువతనం తలెత్తే సమయాల్లో గోదావరి నీటిని తక్షణమే అందించడంలో ప్రభుత్వం చొరవ చూపిందని హర్షం వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత రెండవ సారి జలాల విడుదల చెయ్యడం విశేషం అని అన్నారు.కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు యార్లగడ్డ రవిబాబు, చలసాని శ్రీధర్ తదితరులు పాల్గొని, మంత్రి నిమ్మల రామానాయుడును దుశ్శాలుతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. రైతులకు త్రాగునీరు, సాగునీటి అవసరాలపై స్పందిస్తూ సకాలంలో నీరు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, సాగునీటి సంఘాల నేతలు పాల్గొని, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు.

# ఉమ్మడి మంగళంలో తొలి అడుగు

## సుపరిపాలనకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నానీ

- మండల అభివృద్ధిపై కరపత్రాల పంపిణీ
- ప్రజల్లో విశ్వాసం, రాత్రివేళ బయట తిరిగే భద్రత తేలిన పాలనకు నిదర్శనం
- సమస్యలపై ప్రత్యక్ష అవగాహన
- త్వరిత పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ



**చంద్రగిరి, జూల్కె 3(ఎల్లో సింగం):**

చంద్రగిరి నియోజకవర్గంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం రెండో రోజు ఉమ్మడి మంగళం పంచాయతీలో ఎమ్మెల్యే పులివర్తి నానీ ఘనంగా ప్రారంభించారు. ముందుగా పంచాయతీలోకి చేరిన ఎమ్మెల్యేకు మహిళలు, నాయకులు, కార్యకర్తలు హారతులు పట్టి, తిలకం దిద్ది స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పులివర్తి నానీ మాట్లాడుతూ, ఇంటింటికీ తిరుగుతూ సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంపై అవగాహన కల్పించడంతోపాటు, తిరుపతి రూరల్ మండలంలో గతంలో చేసిన అభివృద్ధి పనుల వివరాలను కరపత్రాల రూపంలో ప్రజలకు అందించామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయని, ఇది మాటలకాదు చేతల ప్రభుత్వం అని ప్రజలకు వివరించారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.గతంలో వైసీపీ పాలనలో ప్రజలు రాత్రివేళ బయటకు వెళ్లడానికే భయపడేవారని, ఇప్పుడుపార్టీలకు అతీతంగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.గతంలో వైసీపీ పాలనలో ప్రజలు రాత్రివేళ బయటకు వెళ్లడానికే భయపడేవారని, ఇప్పుడు భద్రతతో గుండెల మీద చేయి వేసుకుని దర్జాగా తిరుగుతున్నారని చెప్పారు. ప్రజలతో ఆప్యాయంగా మమేకమవుతూ ప్రతి సమస్యను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వీల్కైనంత త్వరగా పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక ప్రక్క సాగుకు సన్నాహాలు మరొకప్రక్క రైతుల కన్నీటి గాధలు

**గతంలో సాగు.22,500- ప్రస్తుతం 16000.**





**కోడూరు::: జులై 3::ఎల్లో సింగం న్యూస్**

కోడూరు: పంట కాలువలకు సాగునీరు విడుదల చేయడంతో కోడూరు మండల ఎగువన రైతులు సాగుకు సన్నాహాలు చేస్తున్నారు. మరొకప్రక్క రైతులు కన్నీరు పెడుతున్నారు.కోడూరు మండలం ఎగువ ప్రాంతమైన నరసింహపురం, విశ్వనాథపల్లి, వి కొత్తపాలెం ,లింగారెడ్డి పాలెం, నక్క వాని దారి గ్రామాలలో రైతులు ట్రాక్టర్ల సహకారంతో విత్తనాలు యద వేస్తూ సాగు చేస్తున్నారు. కోడూరు దిగువ ప్రాంత రైతుల పొలాలలోకి ఉప్పు నీరు రావడంతో ఏమి చెయ్యాలో దిక్కు తోచక కన్నీరు పెడుతున్నారు.పొలం ఉండి తినడానికి పుట్టెడు గింజలు పండగ మేము చేసిన పాపం ఏమిటి మహా ప్రభో అంటూ ఆందోళన చెందుతున్నారు.కోడూరు మండలంలో సాగు విస్తీర్ణం,22,500 కాగా, మండల దిగువ ప్రాంత భూముల్లోకి ఉప్పునీరు చేరడంతో ప్రస్తుతం16 వేల ఎకరాలలోని సాగు సాగుతుందని రైతులు వాపోతున్నారు. రైతుల సమస్యలు ఏనాటికి పరిష్కారం అవుతాయో అంటూ ఆశగా వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్

## నిమ్మలపాలెం గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన సీఈఓ






**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 3**

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలంలో పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.రమణయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యదర్శి బి వి సత్యనారాయణతో కలిసి నిమ్మలపాలెం గ్రామపంచాయతీలో గల ఎస్ డబ్ల్యూ పిసి, పారిశుధ్య కార్మికుల చెత్త సేకరణ, సురక్షిత తాగునీటి ట్యాంకును, పరిశీలించి పంచాయతీ కార్యదర్శి కే వెంకటలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సీఈవో సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వర్షాకాల ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా నేడు నిమ్మలపాలెం గ్రామపంచాయతీని సందర్శించడం జరిగిందని పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చెత్త సేకరణ పనితీరు అన్ని సంతృప్తిగా ఉన్నాయని ఇలానే ప్రతి ఒక్క గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పనులు చేయాలని తెలిపారు

## పంచాయతీ అభివృద్ధికై గ్రామసభ

### గ్రామ సభలో సెల్ఫోన్లో నిమగ్నమైన సచివాలయం 5 ఎం ఎల్ పి హెచ్ ఓ





**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 3**

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేక గ్రామసభ గురువారం ఉదయం 10 గంటల సమయంలో సచివాలయం 4 పరిధిలో సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శైలజ నిర్వహించారు ఈ కార్యక్రమానికి అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు సైతం పాల్గొని సమస్యలపై చర్చిస్తుండగా సచివాలయం 5 పరిధిలో ఎం ఎల్ పి హెచ్ ఓ మాత్రం సెల్ ఫోన్ చూసుకోవడంలో నిమగ్నమై ఈ సమావేశం తో తనకు ఎటువంటి సంబంధం లేదన్నట్టు వ్యవహరించటంపై సమావేశానికి వచ్చిన కొంతమంది ప్రజలకు సేవ చేయవలసిన ప్రభుత్వ ఉద్యోగులే గ్రామ సభల్లో ఈలా వ్యవహరిస్తే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తారా అనే ప్రశ్న తలెత్తుతోందని గ్రామ సభల్లో ఇలాంటివి మళ్లీ జరగకుండా పై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్డి శ్రీదేవి, కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గొరపల్లి రాము, టిడిపి సీనియర్ నాయకులు నక్కరాజు రాము, మరియు వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉందాం

- ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదాం
- రోటరీ జిల్లా అధ్యక్షుడు జె సి రాజు



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

ప్లాస్టిక్ వినియోగాని కి ఎంత దూరంగా ఉంటే అంత ప్రయోజనం అంత ఆరోగ్య మని లేకుంటే రోగాల బారిన పడక తప్పదని, ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం అంటూ రోటరీ జిల్లా అధ్యక్షు లు జె సి రాజు పిలు పునిచ్చారు. గురువా రం నాయుడువలస గ్రామంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంత ర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వ్యతిరేక దినం నేపథ్యంలో విద్యార్థు లు గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించా రు.ఈ సందర్భంగా సంచులను, ప్లాస్టిక్ బాటిల్స్ ప్రదర్శించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జె సి రాజు మాట్లాడుతూ మానవ జీవితంలో నిత్యావసరంగా మా రిపోయిన ప్లాస్టిక్ మానవ మనుగడకు పెనుముప్పుగా ఉందన్నారు.వివిధ రకాల అంతుబట్టని వ్యాధులకు,క్యాన్సర్ లకు ప్లాస్టిక్ కారణమ ని దాని నియంత్రణ కు ప్రతి ఒక్కరు కూ డా కృషి చేయాలన్నా రు. ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ సంచులు,నీళ్ల సీసా లు,ఇయర్ బడ్స్,క్యా రి బాగ్స్,సిగరెట్ ప్యాకెట్స్,ప్లాస్టిక్ చెం చాలు వంటివి వాడకూడదని అన్నా రు.వాడినవి బయట పారేసిన ప్లాస్టిక్ సంచులు,ప్లాస్టిక్ సీసాలు లతో మురుగు కాలు వలు, డంపింగ్ యార్డులు,నిండిపోయి అనేక వ్యాధులకు కారణం అవుతాయ ని అన్నారు. ప్లాస్టిక్ అనే భూతాన్ని పార ద్రోలటం ప్రతి ఒక్కరి భాధ్యత,ఎవరికి వా రే ప్లాస్టిక్ వస్తువుల ను నిషేదించాలన్న స్పృహ కలిగి ఉండా లని తెలియజేశారు. ప్లాస్టిక్ బదులుగా గుడ్డ, పేపర్ సంచులు, జ్యూట్ వస్తువులు వాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు..

# శ్రీకాళహస్తి బీసీ బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కలకలం

- విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- తక్షణ వైద్యం అందించిన ప్రభుత్వ ఏరియా హాస్పిటల్
- విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీసిన ఎమ్మెల్యే
- హాస్టల్ అధికారులను సస్పెండ్ చేయాలని ఆదేశం





**శ్రీకాళహస్తి, జూల్కై 3(ఎల్లో సింగం):**

శ్రీకాళహస్తి బీసీ బాలికల వసతి గృహంలో గురువారం ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. ఆహార విషపూరణ కారణంగా ముగ్గురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్పందించిన అధికారులు వారికి శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో చికిత్సకు ఏర్పాటు చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హాస్పిటల్కు చేరుకొని బాధిత విద్యార్థినులను పరామర్శించి, వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వసతి గృహాల్లో విద్యార్థుల భద్రతకు ప్రభుత్వంగానే కాదు, ప్రత్యేక అధికారుల బాధ్యత చాలా ఎక్కువని అన్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. ఘటనకు కారణమైన వాసతి గృహ సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలంటూ అధికారులను ఆదేశించారు. తదుపరి విచారణకు జిల్లా స్థాయి అధికారులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని మళ్లీ పరిశీలించేందుకు వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు వసతి గృహాల పరిస్థితిపై నిఘా వేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# 2047 నాటికి సికిల్ సెల్ నిర్మూలన లక్ష్యంగా అవగాహన

- డాక్టర్ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ
- డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ చొరవతో ర్యాలీ, రక్తపరీక్షలు
- వివాహానికి ముందు పరీక్షలు తప్పనిసరి
- ప్రతి గిరిజనుడు పరీక్ష చేయించుకోవాలి





**కలికిరి, జూల్కై 3(ఎల్లో సింగం):**

కలికిరి మండలంలోని ఎస్.టి. కాలనీలో 19 జూన్ నుండి 3 జూల్కై 2025 వరకు నిర్వహించిన సికిల్ సెల్ అనీమియా పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని మెడిక్కుర్తి పీహెచ్సీ వైద్యులు డాక్టర్ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టీబి పర్యవేక్షకులు నాగిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన సమావేశంలో ఏఎంసీ డ్కెరెక్టర్ శ్రీనివాస శర్మ అధ్యక్షత వహించారు. మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, 2047 నాటికి సికిల్ సెల్ అనీమియా నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వ మిషన్ కొనసాగుతోందని తెలిపారు. 40 సంవత్సరాల లోపు ఉన్న గిరిజనులు తప్పనిసరిగా రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు.అతను వివరించగా, సికిల్ సెల్ అనీమియా జన్యుపరంగా వచ్చే రక్త సంబంధిత వ్యాధి. తల్లిదండ్రుల నుండి పిల్లలకు ఇది వస్తుంది. దీని లక్షణాల్లో రక్తహీనత, వళ్ళు నొప్పులు, శ్వాసకష్టం, పసుపు కళ్ళు, శరీర ఎదుగుదల లోపాలు, గర్భధారణ సమస్యలు వంటి వాటి ద్వారా వ్యాధి గుర్తించవచ్చు. ఒక్క చుక్క రక్తంతోనే పరీక్ష సాధ్యమని, ప్రతి ఆరోగ్య కార్యకర్త వద్ద కిట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వివాహానికి ముందు యువత తప్పనిసరిగా రక్తపరీక్ష చేయించుకోవాలని సూచించారు. సికిల్ సెల్ నిర్ధారణ అయిన వారికి హైడ్రాక్సీ యూరియా, ఫోలిక్ ఆసిడ్ మాత్రలు అందిస్తామని, అవసరమైతే రక్త మార్పిడి (బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్) వరకు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ర్యాలీ, నినాదాలు, ప్లేకార్డ్ల ప్రదర్శనలు జరగగా, మొత్తం 15మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పర్యవేక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ కార్యవర్గంలో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించినందుకు ఎమ్మెల్యే కోళ్ల కృతజ్ఞతలు తెలిపిన సంఘ సభ్యులు



**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జులై 3**

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మార్కెట్ కమిటీ పాలకవర్గంలో నాయి బ్రాహ్మణలకు స్థానం కల్పించినందుకు శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కి కొత్తవలస నాయి బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు గురువారం ఉదయం 11 గంటల సమయంలో కొత్తవలస మండల కేంద్రంలో విశాఖ అరకు ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న శ్రీ సిద్ధి వినాయక నాయి బ్రాహ్మణ సేవా సంఘ భవనంలో సంఘ అధ్యక్షులు వడ్డాది శంకర్రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో గౌరవ అధ్యక్షులు తెలగరాపు అప్పారావు మాట్లాడుతూ తాత తండ్రుల కాలం నుండి నాయి బ్రాహ్మణ కొలువృత్తిలో ఉంటూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు అనే తేడా లేకుండా సేవ చేసుకుంటూ వస్తున్న మన కులానికి కూటమి ప్రభుత్వంలో శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చొరవతో మార్కెట్ కమిటీ పాలకవర్గంలో కొత్తవలస మండలం దెందేరు గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణుడు మల్లు వలస శ్రీనుకి, స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఇప్పటివరకు నాయి బ్రాహ్మణులను అవసరాలకు వాడుకున్నదే తప్ప ఎవరు సముచిత స్థానం కల్పించలేదని అలాంటిది శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తమ కులానికి స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రేగ ప్రసాద్ , కార్యదర్శి మల్లువలస సత్తిబాబు, కోశాధికారి పట్నాల కృష్ణ ప్రసాద్, ఉప కార్యదర్శి తెలకరాపు దేవుళ్ళు, మండల కన్వీనర్ తెలకరాపు సుందర్రావు, సలహాదారులు ఆతవ రవణ, గోలజాపు మరిడి బాబు గోలజపు గౌరీ, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల హామీలను 90 శాతం అమలు చేశాం

- కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తుంది
- అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా సీఎం చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారు
- ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలోకి తీసుకొచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం
- సుపరిపాలనలో- తొలి అడుగు కార్యక్రమం పట్ల ప్రజల స్పందన అద్భుతం
- గత పాలకులు అనాలోచిత  నిర్ణయాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు
- వైసీపీ ప్రభుత్వంలో మద్యం అమ్మకాలలో రూ. 3,200 కోట్ల అవినీతికి పాల్పడ్డారు
- సంక్షేమ పథకాలు అందాయా... ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఇంటింటీకీ వెళ్లి ఆరా తీస్తున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**టెక్కలి జూన్ 3 ఎల్లో సింగం**

టెక్కలి – కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని గురువారం టెక్కలి నియోజకవర్గం టెక్కలి మండలం చాకిపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు రెండో రోజు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొ న్నారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ పథకాలను అందించామని ప్రజలకు తెలిపారు. అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ వంటి అంశాలను వివరించారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నామని, ఉచిత బస్సుతో ఆటో డ్రైవర్లు నష్టపోకుండా వారికి కూడా ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఇంటింటీకి సంక్షేమం, వాడవాడల అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తోందని అన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 90 శాతం అమలు చేశాం

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 90 శాతం అమలు చేశామని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లను సంవత్సరానికి రూ.34 వేల కోట్లు అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చామని, తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది లబ్ధిదారులకు పథకం అందచేశామన్నారు. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి వాటి పరీక్షలు పూర్తిచేశామని, మరి కొద్ది రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని, రూ.4 వేలు వృద్ధాప్య , వితంతు పింఛన్లు అందిస్తున్నామని, రూ. 6 వేలు దివ్యాంగ పంఛన్లు, రూ.10 వేలు డయాలసిస్ రోగులకు అందిస్తున్నామని, మంచానికే పరిమితమైన వారికి రూ. 15 కూటమి ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ నెలలోనే కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు ఇస్తుందని. అదే రోజున రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఖాతాల్లో జమ చేయడం జరుగతుందని అన్నారు.

## మానవత్వం లేని వ్యక్తి రాష్ట్ర రాజకీయాల్లో ఉండే అర్హత లేదు

పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి మానవత్వం లేదని, అలాంటి వ్యక్తి రాష్ట్ర రాజకీయాల్లో ఉండే అర్హత లేదని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో రూ.3,200 కోట్ల రూపాయలు మద్యం అమ్మకాలలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. భూ సర్వే పేరుతో రాష్ట్రంలో భూ సమస్యలు సృష్టించారని, వాటన్నింటినీ పరిష్కారం చేస్తున్నామని చెప్పారు . అదేవిధంగా 3 లక్షల పింఛన్లు తొలగించారని, వాటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా అని చెప్పి రూ. 7 వేలు ఇచ్చి రైతులను మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రూ . 10 లక్షలు కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని, సమర్థవంతమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో పెట్టుబడులు



పెట్టేందుకు వస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు రాలేదని చెప్పారు.జారీ చేసిన వారు: పిఆర్వో, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక , మత్స్యశాఖ మంత్రివర్యులు.

# విద్యను వ్యాపారంగా మార్చొద్దు

- ఆర్‌టిఈ అమలు చేయని స్కూల్స్‌ను సీజ్ చేయాలి: వి. భరత్ కుమార్
- విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్
- స్కూల్ బంద్ చేయడం సరికాదు
- నర్సరీకి లక్షల ఫీజులు
- మైనారిటీ విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారింది
- పాఠశాలలను కిరాణా షాప్‌లా మార్చేశారు
- బుక్స్, పెన్నులు, షూల అమ్మకం అనియంత్రితంగా సాగుతోంది



**ఉమ్మడి కర్నూలు జిల్లా కర్నూలు జూన్ 3 ఎల్లో సింగం**

విద్యను అంగడి సరుకు గా మార్చారు, అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్నారు. ఆచారి రాష్ట్ర అధ్యక్షులు బిసి ఎస్సి ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమాఖ్య వి భరత్ కుమార్ అన్నారు. స్థానిక బిర్లాగేటు నందు బీసీ ఎస్సి ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమాఖ్య కార్యాలయం జిల్లా అధ్యక్షులు ఎమ్. శేఖర్ అధ్యక్షతన సమావేశం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వి. భరత్ కుమార్ మాట్లాడుతూ ప్రవేట్ కార్పొరేట్ విద్య సంస్థల ధనదాహానికి అడ్డు అదుపు లేకుండా పోయింది అని నేడు %వీదీూా వీజూా% లాంటి ప్రొఫెషనల్ కోర్సు లకు కూడా లేనటువంటి ఫీజులు కేవలం నర్సరీ మరియు ప్లే క్లాస్ లకే వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, విద్య ను వ్యాపారం చేస్తూ పేద విద్యార్థులకు చదువును అందని ద్రాక్ష గా మార్చారని, కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన విద్య హక్కు చట్టం ప్రకారం కేవలం 25% మంది విద్యార్థుల కు ఉచితంగా చదువుకుంటారు అనుకుంటే ఆ జీవో కు అడ్డు వస్తూ ఈ విధంగా స్కూల్ బంద్ చేయడం సరికాదని ప్రవేట్ స్కూల్ యాజమాన్యం ని కోరారు, రాష్ట్ర ప్రభుత్వం కూడా స్కూల్ యాజమాన్యలకు తోత్తు గా వ్యవహారిస్తూ ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిద్రవ్యవస్థ లో ఉండటం దారుణం అని ఎద్దేవా చేసారు,కొన్ని ప్రేవేట్ పాఠశాలలో కనీస సదుపాయాలు లేవని, అర్హత లేని వ్యక్తులు చదువు చెప్తున్నారని తెలిపారు, పెన్ను లు బుక్ లు షూ లు అమ్ముకుంటు పాఠశాల ను కిరాణం స్టోర్ చేసారని ఆవేదన వ్యక్తం చేసారు.నిబంధనలు పాటించకుండా ఫీజులు పెంచుకొని ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్న ప్రవేట్ స్కూల్ ను సీజ్ చేయాలనీ డిమాండ్ చేసారు, ఆర్‌టిఈ యాక్ట్ అమలు చేయని పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు, విద్యశాఖ అధికారుల మాటలు ఒకరకం చేతలు ఒకరకం అని ఎద్దేవా చేసారు, ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ఎ. మద్దిలేటీ, ఉపాధ్యక్షులు మాబాషా, నగర అద్యక్ష కార్యదర్శులు రాజు, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండ బీచ్‌ను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్

**-బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పునరుద్ధరణ తర్వాత పరిశీలన**

**-బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగిస్తాం.. బీచ్ సుందరీకరణకు మరిన్ని చర్యలు తీసుకుంటామని హామీ**

**-రుషికొండ బీచ్ లో పర్యాటక సందడి పెరగడానికి అవసరమైన చర్యలపై చర్చ**

**-అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి సాగర తీరంలో డబుల్ డెక్కర్ బస్సుల పరిశీలన**

**-పర్యాటకులకు, నగరవాసులకు అనుభూతి భరితమైన, పర్యావరణహితమైన ప్రయాణాన్ని అందిస్తామని వెల్లడి**



**విశాఖపట్నం, జులై 3 (ఎల్లో సింగం ప్రతినిధి):**

పరిశుభ్రత, భద్రత, పర్యావరణ నిర్వహణ, ట్రాఫిక్ మేనేజ్ మెంట్, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్రే వాటర్ నిర్వహణ, మౌలిక సదుపాయాలు తదితర అంశాలను జిల్లా యంత్రాంగం, శాఖల సమన్వయం, రాజకీయ నాయకత్వంతో ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి విశాఖపట్నంలోని రుషికొండ బీచ్ లో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్ లో సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు. బీచ్ లో దుకాణాలు నడుపుతున్నవాళ్లు, లైఫ్ గార్డులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. బీచ్ లో బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగించడమే కాకుండా బీచ్ సుందరీకరణకు మరిన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అదే విధంగా బీచ్ లో పర్యాటక సందడి పెరగడానికి అవసరమైన చర్యలపై చర్చించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అనంతరం బీచ్ రోడ్డులో తిరగనున్న డబుల్ డెక్కర్ ఈవీ బస్సులను పరిశీలించారు. పర్యాటక ఆకర్షణగా నిలవబోతున్న హప్ ఆన్, హప్ ఆఫ్ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు త్వరలోనే విశాఖ నగరంలో సేవలందించనున్నాయని తెలిపారు. పర్యాటకులకు, నగరవాసులకు అనుభూతి భరితమైన, పర్యావరణహితమైన ప్రయాణాన్ని అందిస్తాయన్నారు. డబులు డెక్కర్ బస్సులు విశాఖ పర్యాటక రంగాన్ని కొత్త దిశలో తీసుకెళ్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖ అనగానే సుందరమైన ప్రకృతి రమణీయత ప్రాంతాలు కళ్లముందు కదలాడుతాయని అన్నారు. బ్లూఫాగ్ బీచ్ సర్టిఫికేషన్ అంటే ఎన్నో పారామీటర్స్ చూసి అందించే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు అన్నారు. తద్వారా ప్రభుత్వానికి ఆదాయ వనరులు పెరిగి, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్గుతాయన్నారు. బ్లూఫ్లాగ్ సర్టిఫికేట్ ఉన్న బీచ్ లను విదేశీ పర్యాటకులు సైతం ఎక్కువగా సందర్శించే వీలుందన్నారు. ఈ క్రమంలో డెన్మార్క్ కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ అందించిన బ్లూఫాగ్ సర్టిఫికేషన్ ను నిర్ణీత ప్రమాణాలు పాటించి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పర్యావరణహిత, ప్రమాదరహిత బీచ్ గా గా పేరున్న రుషికొండ బీచ్ లో పరిశుభ్రత, సౌకర్యాలు అద్భుతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అందరికీ ఉపయోగపడేలా, అందంగా కనిపించేలా, నిత్యం పరిశుభ్రతను పాటించేలా, సందర్శకులకు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వెల్లడించారు. బీచ్ పరిశుభ్రతపై పర్యాటకులకు అవగాహన కల్పించాలన్నారు. కలకాలం బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ ఉండే విధంగా ఏ రకమైన చర్యలు తీసుకోవాలని చర్చించామన్నారు. తరుచూ సముద్రగాలులు వీస్తుండటం వల్ల బీచ్ లో కట్టడాలు కట్టేందుకు ఇబ్బంది ఉన్న మాట వాస్తవం అని మంత్రి దుర్గేష్ అన్నారు. మురుగునీరు ద్వారా వచ్చే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన అవసరముందన్నారు.. వీటన్నింటిపై దృష్టిసారించామన్నారు. అనవసరమైన కట్టడాలను కూల్చేసి చూడ్డానికి అందంగా, పరిశుభ్రమైన బీచ్ గా కనిపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ నిబంధనల వల్ల ఇటీవల బ్లూఫాగ్ బీచ్ సర్టిఫికేషన్ కు కొన్ని అవాంతరాలు వచ్చాయని గుర్తుచేశారు. దాన్ని అధిగమించి మళ్లీ బ్లూఫాగ్ సర్టిఫికేషన్ వచ్చేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రూ.24 లక్షలతో సుందరంగా తీర్చిదిద్దేందుకు పర్యాటక శాఖ తరపున ఖర్చు చేయడానికి నిర్ణయించామన్నారు.ఈ నేపథ్యంలో బీచ్ కు వచ్చే సందర్శకులకు ఏయే సౌకర్యాలు కల్పించాలన్న అంశంపై దృష్టి సారించామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పచ్చదనం పెంచాలని నిర్ణయించామన్నారు. సమగ్ర కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. టూరిజం శాఖ, జిల్లా యంత్రాంగం, మున్సిపాలిటీ, రాజకీయంగా ఇలా అందరూ సమన్వయం చేసుకొని ఈ ప్రాంతాన్ని అద్భుత ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ ఒక్క బీచే కాకుండా రాష్ట్రంలో మరిన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ వచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు.. 974 కి.మీల సముద్రతీరాన్ని పర్యాటకులు సందర్శించేలా చర్యలు ఉంటాయన్నారు.. వాటర్ స్పోర్ట్స్, వెల్ నెస్ సెంటర్లు, ఎకో, అడ్వెంచర్ టూరిజంలకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు..

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో సరైన రాజకీయ నాయకత్వం లేకపోవడంవల్ల పుదచ్చేరి ప్రభుత్వం ఆపేసిన కార్డేలియా సముద్ర విహార నౌకను తిరిగి ప్రారంభించామని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ అంశంపై గతంలో బెంగుళూరులో జరిగిన పర్యాటక సదస్సులో తాను పాండిచ్చేరి మంత్రితో చర్చించి నౌకను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నానని తెలిపారు. అంతర్జాతీయ క్రూజ్ టర్మినల్ ను విశాఖ పోర్టు అథారిటీ వాళ్లు అద్భుతంగా నిర్మించారని తెలిపారు.. త్వరలోనే క్రూజ్ టూరిజం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నానన్నారు. ప్రస్తుతం సెప్టెంబర్ వరకు నాలుగు పర్యాయాలు మాత్రమే నడపాలని నిర్ణయించామని, అనంతరం ఏడాదిలో 365 రోజులు నడిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్రూజ్ టూరిజం ద్వారా పర్యాటకులను మరింత ఆకర్షించాలని భావిస్తున్నామన్నారు. విశాఖకు వచ్చే పర్యాటకులు కేవలం సముద్రప్రయాణం చేయడం మాత్రమే కాదు స్థానికంగా ఉన్న ప్రాంతాలను సందర్శించేలా టూరిజం సర్క్యూట్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# హామీలు అమలు చేస్తున్నా.. బురద జల్లుతున్నారు

**-ఐదేళ్లలో జగన్ ఒక్క మంచి పని కూడా చేయలేదు**

**-రూ. 1000 పెన్షన్ పెంపుకే జగన్ కు ఐదేళ్లు పట్టింది**

**-సొంత పార్టీ కార్యకర్త కారు కిందపడి చనిపోయినా బాధ్యత లేదు**

**-అలాంటి జగన్ కు రాష్ట్ర ప్రజల పై బాధ్యత ఎలా ఉంటుంది**

**-సుపరిపాలన తొలి అడుగులో మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

**మార్కాపురం, జులై 3 (ఎల్లో సింగం ప్రతినిధి):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే మేనిఫెస్టోలో పేర్కొన్న అనేక హామీలను అమలు చేసిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నా సరే.. ప్రజా సంక్షేమం కోసం ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే మరో వైపు వైసీపీ నేతలు అబద్ధాలు, అసత్య ప్రచారాలతో కూటమి ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు మార్కాపురం నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి%ా% సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఏలూరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి%ా% ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు గత 15 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు. పేదలకు ఇచ్చే సామాజిక భద్రతా పెన్షన్ ను వెయ్యి పెంచడానికే జగన్ కు ఐదేళ్లు పట్టిందని%ా% రాష్ట్ర ప్రజలపై ఆయనకు ఉన్న ప్రేమకు ఇంతకంటే నిదర్శనమేమి కావాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. రోడ్డుపై వెళ్తుంటే ఏదైనా ప్రమాదం జరిగితే%ా% ఎవరైనా ఆగి బాధితులకు సహాయం చేస్తారన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం సొంత పార్టీ కార్యకర్త%ా% తన కారు కింద పడి నలిగి పోయినా%ా%. బాధ్యత లేకుండా క్షతగాత్రుడిని రోడ్డు పక్కన పడేసి, అతని మరణానికి కారణమయ్యాడని ఆరోపించారు. అటువంటి జగన్మోహన్ రెడ్డికి ఇక రాష్ట్ర ప్రజలపై బాధ్యత ఎలా ఉంటుందని ప్రశ్నించారు.



## ఒకే ఒక్క సంతకంతో

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో సంక్షేమానికి నూతన అధ్యాయం మొదలయ్యిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం ఒకే ఒక సంతకం పెట్టి%ా% రూ.3 వేల పెన్షన్ ను నాలుగు వేలకు పెంచారని తెలిపారు. దివ్యాంగులకు రూ.10,000, శాశ్వతంగా మంచానికే పరిమితమైన రోగులకు నెలకు రూ.15,000 అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 64 లక్షల పెన్షనర్ల కోసం ఏడాదికి రూ.34,000 కోట్ల ఖర్చు చేస్తున్నామన్నారు. అదే విధంగా 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో వారి బంగారు భవిష్యత్ కోసం తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు గొట్టిపాటి వివరించారు. అర్హులైన మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు. అదే విధంగా లోకేష్ పాదయాత్ర సందర్భంగా యువతకు ఇచ్చిన మాట కోసం త్వరలోనే 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని కూడా ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు%ా% రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.14,000 కలిపి అందిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరుగుతున్నా%ా%, సంక్షేమ పథకాలు అమలవుతున్నా%ా% వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని%ా% ప్రజలు కూడా వీటిని గమనించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా%ా% మార్కాపురం మున్సిపాలిటీకి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ తరుపున కేటాయించిన రెండు చెత్త తరలించే ట్రాక్టర్లను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in